


డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc. Ph.D.

అనుగ్రహ మాలామంత్రము

ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం ఓం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం

# జగజ్జనని శ్రీమహా యోగేశ్వరీదేవి

## ధ్యానవిధానము



జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీ దేవి

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc. Ph.D.

**అనుగ్రహ మాలామంత్రము**

ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం ఓం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం

# జగజ్జనని శ్రీమహా యోగేశ్వరీదేవి

## ధ్యానవిధానము



జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీ దేవి

mission RK
SSS-Hyderabad.

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc. Ph.D.

**జగజ్జనని శ్రీమహా యోగేశ్వరీదేవి ధ్యానవిధానము**

(7-1-99న సుకృతానిలయంలో మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు వివరించిన జగజ్జనని శ్రీ మహా యోగేశ్వరీదేవి ధ్యానవిధానము)


**ప్రథమ ముద్రణ :**

**గురుపౌర్ణిమ 1999**

**ప్రతులకు:**

**గటకాల మల్లికార్జునరావు, కన్వీనర్,**
జగజ్జనని శ్రీ మహా యోగేశ్వరీదేవి ట్రస్ట్,
50, సుకృతానిలయము,
వేణుగోపాల్‌నగర్, గుంటూరు-4.

వెల : రు. 10.00



P. SITA RAMUDU.
VISWAKARMA HOME LIBRARY
Plot No 44, VENUGOPAL NAGAR,
GUNTUR-4.




**డి.టి.పి.**

ఇంద్రా కంప్యూటర్స్,
44, వేణుగోపాల్‌నగర్,
గుంటూరు - 4.


## కృతజ్ఞతలు


గుంటూరుజిల్లా నర్సరావుపేట వాస్తవ్యులు **కీ.శే. గటకాల కోటోజి, లక్ష్మీబాయిగార్ల జ్ఞాపకార్థం** వారి కుమారులు, కోడళ్ళు ఈ గ్రంథ ప్రచురణకు అవసరమైన సంపూర్ణ ఆర్థిక సహకారాన్ని అందించారు.

ఈ పుణ్య దంపతులకు జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీ దేవి శుభాశీస్సులు లభించుగాక!

# శ్రీ జగజ్జనని మహాయోగేశ్వరీదేవి ట్రస్టు


రిజిష్టరు నెం. 7/99, ఫోన్ : 235777
50, వేణుగోపాల్‌నగర్, గుంటూరు - 4.




| | | |
|---|---|---|
| కన్వీనర్ : | జి. మల్లికార్జునరావు | 8-12-38 ఎ, కొండలరావు పేట, నరసరావుపేట. |
| కార్యదర్శి : | ఏ. రమేష్ | శంకరమఠం వద్ద, కృష్ణలంక, విజయవాడ. |
| కోశాధికారి : | కె. రంగనాయకులు | సంగడిగుంట, గుంటూరు. |
| ట్రస్టీలు : | జి. కాశీనాధబాబు | ఎర్రబాలెం |
| | వి. వెంకటేశ్వరరావు | ప్రజ్ఞా విద్యానికేతన్ నంబూరు. |
| | పి. శాంతారావు | కస్తూరిపేట, రేపల్లె. |
| | కె. రామకోటేశ్వరరావు | ఫెర్టిలైజర్ డీలర్, అద్దంకి. |



# శ్రీ జగజ్జనని మహాయోగేశ్వరీదేవి ట్రస్టు

ఈ ట్రస్టును స్థాపించటంలో గల ముఖ్య ఉద్దేశ్యము?

ఈ సంస్థ ఏ ఏ కార్యక్రమాలు చేపట్టింది? ఇంతవరకు ఎన్ని కార్యక్రమాల్ని పూర్తిచేసింది. రాబోయే నవయుగావతరణలో ఈ సంస్థ పాత్ర ఏమిటి? అనే విషయాన్ని స్థూలంగా ఆలోచించినట్లైతే ముందుగా-

**ఈ సంస్థను స్థాపించటంలో గల ముఖ్య ఉద్దేశ్యం:**

ఈ సంస్థ ముఖ్యంగా 3 విషయాలపై తన దృష్టిని కేంద్రీకరించింది -అవి

**1 ఒకే విశ్వం. 2 ఒకే ధర్మం. 3 ఒకే భాష.**

యావత్ప్రపంచము ఈ మూడు విషయాలను ఒకే తాటి మీదకు తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నది.

**1 ఒకే విశ్వం:** ఎల్లలు లేని విశ్వము అంటే ఏ విధమైన ఆంక్షలు (పాస్‌పోర్ట్, వీసా వంటివి) లేకుండా ప్రపంచంలో ఏ మూలకైనా వెళ్ళగల్గిన స్వాతంత్ర్యం ఈనాటి మానవుడికి రావాలి. ప్రపంచమంతటికీ ఒకే రాజ్యాంగము, పరిపాలనా వ్యవస్థ, కలిగి రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న హక్కులు బాధ్యతలు ఇప్పుడెలా ఉన్నాయో అప్పుడు ఆనాడు ఆయా దేశాలకుంటాయి. యుద్ధ సన్నద్ధత, రక్షణ భారం లాంటి సమస్యలు ఆనాడుండబోవు.

**2 ఒకే ధర్మం:** దేశ, కాల, మతాతీతమైన మానవ ధర్మం - వస్తువులకి ప్రకృతిసహజంగా ఉన్నట్లుగానే ఉప్పు - ఉప్పుగా, చక్కెర - తియ్యగా ఉన్నట్లుగానే మానవశరీర ధర్మాలు గూడా జాతి, మత, కులాతీతంగా ఒకేరకంగా ఉంటుంది -ఉన్నది ఒకే ఒక్క ధర్మం: సత్యమైన, శాశ్వతమైన, నిత్యనూతనమైన, సనాతతమైన వేద ధర్మం: అదే సూర్య, చంద్ర, అగ్ని విద్య.

**3 ఒకే భాష:** ప్రపంచంలో ఉండే శాశ్వత సత్యాలను చెప్పే హృదయ భాష. అది ఈనాడు ఎల్లలు లేని విశ్వప్రపంచానికి ఏకైక భాషగా కంప్యూటర్

అద్భుతంగా పనిచేస్తోంది. ప్రపంచంలో నలుమూలలా ఒకే ధర్మం ఏ విధంగా అర్థం చేసుకోవాలో, అనుసరించాలో దాన్ని గురించి చెప్పేది.

**భారతదేశం యొక్క అత్యంత పటిష్టమైన త్రివిధ శక్తులు**

గాయత్రీ మంత్రపు అధిష్ఠానదేవతగా కీర్తించబడుతున్న సూర్యుడు (సవితాదేవత) గాయత్రి యొక్క త్రయీవిద్యనుపాసించి వేదమాతగా, దేవమాతగా, విశ్వమాతగా వెలువడుతున్నాడు.

| | | |
|---|---|---|
| **వేదమాత** | **దేవమాత** | **విశ్వమాత** |
| **హ్రీం** | **శ్రీం** | **క్లీం** |
| **విద్యాలయం** | **దేవాలయం** | **వైద్యాలయం** |

యోగవిద్యను అందించటానికి అవసరమయ్యే త్రివిధ ఆలయాలే **విద్యాలయం, వైద్యాలయం, దేవాలయం.**

ఈ మూడూ ఒకే వసతిలో ఉంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. ఈ 3 ఉన్నచోట మనుషుల కూటమి చూస్తాం.

1. విద్యనిచ్చే గురువు దగ్గర శిష్యులు చేరతారు.
2. ఆరోగ్యాన్నిచ్చే వైద్యుని దగ్గరికి వ్యక్తులు చేరతారు
3. దేవాలయాలు దేవతాశక్తులు - అంటే ప్రకృతి శక్తులు. ప్రకృతి శక్తులతో ఈనాటి సైంటిస్టులు ఏ పని చేస్తున్నారో - పూర్వకాలంలో దేవతాశక్తులతో ఋషులు ఆ పని చేసేవారు. మళ్ళా అక్కడకు మనుషులు చేరతారు.

**యోగవిద్యాపరంగా విద్యావ్యవస్థను సవరించాలి.**

యోగవిద్య వైపుకు తీసుకువెళ్ళే విధంగా ఈనాటి విద్యావ్యవస్థను సవరించాలి. వాళ్ళు ఏది చదువుకుంటున్నప్పటికీ ఆ చదువు యోగవిద్య వైపుకు తీసుకువెళ్ళేటట్లుగా దాన్ని సవరించాలి. ఇంజనీరింగ్ చదివినా, మెడిసిన్ చదివినా, లా చదివినా, ఏది చదివినా మంచి ఉద్యోగం చెయ్యాలి, డబ్బు సంపాదించాలనే ఆలోచలలో మార్పు తెచ్చి విద్య యొక్క అసలైన లక్ష్యం తెలియచెప్పాలి.

**విద్యా దదాతి వినయం**

జీవితం యొక్క లక్ష్యం ఏమిటి? ఎలా జీవించాలి? సరైన సమయంలో, సరైన ఆలోచన్లు జీవితంలో ఎలా ఆచరణలో పెట్టాలి? ఇదీ విద్య నేర్పే సరైన జీవిత విధానం.

వైద్యాలయాలు, వైద్యం గురించి చాలా రకాలుగా ఈనాటి వైద్యరంగం మనకు పరిచయమయింది. కాని 3 రకాలైనటువంటి వైద్య విధానాలు, రోగ నివారణా చికిత్సా విధానాలు అతి త్వరలో ప్రపంచానికి చాలా అలవాటు పడబోతున్నాయి.

**1. సూర్యకిరణ చికిత్సా విధానము:** ఇప్పుడెలా అల్లోపతి నర్సింగ్ హోమ్స్‌కు వెళ్తున్నామో అదే విధంగా మనం వర్ణ చికిత్స, కలర్ థెరపి. రోగనివారణలో రంగుల ప్రభావం, దాన్నే సూర్య కిరణ చికిత్సా విధానం అంటాం. మనం వాటిని అమలులోకి తేవాలి.

**2. హోమియోపతి:** దీనిలో వేద విజ్ఞానం స్పష్టంగా ఉంది. రాబోయే యుగానికి హోమియో విధానం - వేద విధానం ఫేషన్ అవుతుంది.

**3. ఆయుర్వేదం:** పూర్తిగా వేద విధానాలను అమలు పరచే వైద్య ప్రక్రియలు అందించబడుతుంది.

## ముందు మాట

# జగజ్జనని శ్రీమహా యోగేశ్వరీదేవి

1. సృష్టిలోని సమస్త చరాచర సముదాయాల ఆవిర్భావము "ఏకైక అఖండ జగద్గురు సత్తా" యొక్క, యోగమాయ యొక్క విలక్షణ రూపకల్పన.

2. అనేక దేవతా ఉపాసనలు ఆ యోగమాయ యొక్క విభిన్న అంశములే.

3. ఈ విభిన్న అంశములన్నీ 3 సమూహాలుగా ఏర్పడతాయి. వాటినే ప్రకృతిలోని 3 మహాశక్తిధారలుగా గుర్తించవచ్చు. అవే

1. మహాకాళి, (కాలము యొక్క శక్తి)
2. మహాలక్ష్మి (వనరుల యొక్క శక్తి)
3. మహా సరస్వతి (సంకల్పాల శక్తి)

ఈ శక్తులే మన భారతీయ సంస్కృతిలో శివపార్వతులుగా, లక్ష్మీ నారాయణులుగా, వాణీ హిరణ్యగర్భులుగా, - Positive, negative విడిపోయి భూర్, భువః, స్వః తలాలలోని అన్ని విధముల సృష్టికి కారణమౌతున్నాయి.

4. ఈ మూడు తలాలనుండీ పైన ఉన్న మహర్లోకానికి వెళ్ళటానికి ఈ మహాకాళీ, మహాలక్ష్మీ, మహాసరస్వతుల కలయిక జరగాలి. అదే మహాకాల చక్రవర్తి యంత్రములోని బిందువు. ఈ బిందువు ఏకైక అఖండ జగద్గురు సత్తా యొక్క, వేదపురుషుని యొక్క యోగమాయగా గుర్తించవచ్చు. (ప్రకృతి).

5. షోడశకళా పరిపూర్ణుడైన ఆ జగద్గురు సత్తా యొక్క "శ్రీకృష్ణావతారం"లో ఈ సమస్త ప్రకృతిని (అన్ని తలాలలోను) యోగమాయా శక్తి అంతరిక్షంలో నిలబడి ఆయన కార్యక్రమాలను విజయవంతం చేసినది.

6. ఈ యోగమాయా శక్తినే అనేక పేర్లతో C.V.V. గారు నమస్కారం పెట్టి ఊరుకోమనటం, బ్లావెట్స్కీ యొక్క సీక్రెట్ డాక్ట్రిన్ రచన, లాహిరీ మహాశయ యొక్క అనేకమంది గురు పరంపరకు సంబంధించిన 'క్రియా యోగదీక్ష' - రామకృష్ణ పరమహంస, శారదామాత యొక్క సకల దేవతా శక్తులను తిరిగి ప్రాణప్రతిష్ఠ చేయటం, శిర్డీసాయి, సత్యసాయి యొక్క విలక్షణ యోగశక్తి ప్రకటీకరణ, అరవిందుల Supra mental descent, దానికి Mother యొక్క సహకారము, దయానంద సరస్వతి, శ్రీరామశర్మ ఆచార్యల యొక్క గాయత్రి ఉపాసన, ఇవన్నీ జగజ్జనని మహా యోగేశ్వరీదేవిని భూమి మీద అవతరణకు చేసిన ప్రయత్నాలే! వీరి ప్రయత్నాలు కొన్ని వేల సంవత్సరాల నుండి దేశ, విదేశాలలో అనేక మంది మహనీయుల యొక్క ప్రయత్నాలకు ఉదాహరణ.

7. ఈ జగజ్జనని శ్రీమహా యోగేశ్వరీదేవి - "ఏకైక అఖండ జగద్గురు సత్తా" యుగ్మము చిట్టచివరి ద్వంద్వము. ఈ స్థాయి వరకు ప్రవేశించటానికి కావల్సిన ప్రయత్నాలు ఈ దేవాలయంలో లభిస్తాయి. తర్వాత అద్వైతసిద్ధియే!!

| | ఆయుధాలు | రంగులు | కిరణములు |
|---|---|---|---|
| 1. | బాణాలు, ధనుస్సు | ఎరుపు | ఉదన్వను |
| 2. | పాశము, అంకుశము | కాషాయము | సుషుమ్న, సురాదనా |
| 3. | కమండలము, జపమాల | పసుపు | విశ్వవ్యచా |
| 4. | అభయము, వరదానము | ఆకుపచ్చ | విశ్వకర్మ |
| 5. | చక్రము, శంఖము | నీలము | ఉదావను |
| 6. | కత్తి, గద | ఇండిగో | విశ్వవ్యచా |
| 7. | ఢమరు, త్రిశూలము | వైలెట్ | హరికేశ |

| | గుణములు | అభివ్యక్తి |
|---|---|---|
| 1. | **సంకల్పము** | తక్షణమే ఆలోచనలు క్రియారూపము దాల్చుట |
| 2. | **ప్రజ్ఞ, ప్రేమ** | సహనము, క్షమ |
| 3. | **క్రియ** | చేయుపనిలో కౌశలము పెంచుకొనుట |
| 4. | **సంతులన** | స్థూల, సూక్ష్మ, కారణ క్షేత్రాలు |
| 5. | **విజ్ఞానము** | ప్రకృతియే గురువు. |
| 6. | **భక్తి** | నిరంతర స్మరణ(లక్ష్యం) |
| 7. | **వ్యవస్థ** | లక్ష్యసాధనకు అందరూ వేరు వేరు బాధ్యతలు కలసి నిర్వహించుట |



## అనుగ్రహ మాలామంత్ర వివరణ

గురువు అనుగ్రహానికి పాత్రులవడానికి సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వసమర్థుడు అయిన గురువుకి సమర్పణ ఎలా చేయాలో, మన సంస్కారాలను ఎలా వదలగొట్టుకోవాలో తెలిపేదే అనుగ్రహ మాలామంత్రము.

గాయత్రీ మహామంత్రము. షోడశీ మహామంత్రము శ్రీం బీజము కలిపి అనుగ్రహమాలామంత్రముగా పూజ్య గురుదేవులైన డా ॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు 1997 దుర్గాష్టమినాటి అర్థరాత్రి సమయంలో పృథ్వీగ్రహానికి అందించియున్నారు. ప్రపంచచరిత్రలో ఆధ్యాత్మికజగత్తులో అనుగ్రహ మాలామంత్రము ఒక అద్భుత, విశిష్ట ఆధ్యాత్మిక వైజ్ఞానిక అనుసంధాన ప్రయోగము. ఇందులో ఉన్నటువంటి మంత్రముల యొక్క విశేష జ్ఞానాన్ని అవగాహన చేసుకుందాము.

'ఓం' - అ 'ఓం' మన లక్ష్యము, మన గోల్. అదే మన సిలబస్.

ఆధ్యాత్మిక జగత్తులో ప్రణవమయిన 'ఓం' అనకుండా ఏమీ చెయ్యము. ఏ మంత్రము చెప్పుకోము. 'ఓం' అనేటప్పుడు మనం ఏ లక్ష్యాన్ని సాధించటం కోసం కష్టపడుతున్నాము అనేది తెలియాలి. లక్ష్యము తెలియక ఎంతమంది గురువుల వద్దకు వెళ్ళినా, ఎన్ని సాధనలు చేసినా ఉపయోగము లేదు.

అ + ఉ + మ = ఓం.

**అ** మన **స్థూలశరీరము.** మన ఫిజికల్ బోడీ.

**ఉ** **సూక్ష్మశరీరము.** సూక్ష్మశరీరము అంటే పూర్తిగా అవగాహనకు రాకపోతే మన మనస్సు అని అనుకొందాం.

**మ** మన మనస్సుని, శరీరాన్ని కూడా నడిపే చేతసత్వము, consciousness. ఆధ్యాత్మిక భాషలో దాన్ని **కారణశరీరము** అంటాము.

ఆధ్యాత్మికజగత్తులో ఏ సాధన చేసినా, ఏ సహస్రనామాలు చేసినా, ఏ హఠయోగం చేసినా, మీరు ఏదైనా చేసుకోండి, దానికి మీరు ఆధ్యాత్మికత అని పేరు పెడితే మాత్రం ఈ మూడింట్లో ఏదో ఒక దానిలో మార్పు జరుగుతూ ఉండాలి.

మీ **ఫిజికల్ బోడీ**లో అయినా మార్పు రావాలి.

మీ **మనస్సు**లో అయినా మార్పు రావాలి,

మీ **చేతనత్వము**లో అయినా మార్పురావాలి.

సాధనవల్ల మీ స్థూల, సూక్ష్మ, కారణ శరీరాల్లో మార్పు వస్తేనే దాన్ని మీరు కరెక్టుగా చేసినట్లు. లేకపోతే చెయ్యనట్లే.

మన జీవితం మనం నేర్చుకొనేటువంటి ఆధ్యాత్మికతకు ఆయువు పట్టుగా ఉండాలి. అది నేర్చుకోవడానికి మనం ప్రయత్నిస్తున్నాం.

ఓం శాంతిః శాంతిః శాంతిః

మన ఫిజికల్ బోడీ, మన మనస్సు, మన చేతనత్వము ఈ మూడింట్లో మెల్లిమెల్లిగా శాంతి రావడమే మన లక్ష్యము. మన ఆధ్యాత్మికతలో కోరికలు ఎన్ని తీరాయి అన్నది లక్ష్యము కాదు. ఏ ఉపాసన చేస్తున్నా స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలలో మీకు శాంతి లభిస్తూవుంటే మీరు కరెక్టుమార్గంలో ఉన్నారు అని అర్థం.

గురువుకు సమర్పణకు, మన సంస్కారాలను వదలుగొట్టుకోవటానికి మీకు షోడశి ఇస్తున్నాను.

మిమ్మల్ని వదిలేసుకొని, మీ బాధల్ని వదిలేసుకొని,

సర్వజ్ఞత్వాన్ని పొందడాన్కి, సర్వవ్యాపకత్వాన్ని పొందడాన్కి,

సర్వసమర్థతని పొందడాన్కి, ఈ షోడశి చాలు.





కాని ఈ షోడశితో పాటు ప్రకృతిలో ఉన్నటువంటి 24 శక్తులను మీరు కలుపుకోవాలి. అది గాయత్రీ మంత్రము.

1. గాయంత్రీ మంత్రము, 2. షోడశి మంత్రములను ఉపయోగించుకొంటున్న దానినే అనుగ్రహ మాలామంత్రము అన్నాము.

గురువు అనుగ్రహాన్కి పాత్రులవడాన్కి మన అల్పజ్ఞత్వం వదులుకోవాలి. అల్పజ్ఞత్వానికి కారణము ఈ శరీరము. ఇది 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, 5 తన్మాత్రలు, వానిని యాక్టివేట్ చేసే 5 ప్రాణాలు, వీటిని మోటివేట్ చేసే 4 అంతఃకరణాలు ఉన్నాయి. ఇవి మనల్ని కట్టి పడేస్తున్నాయి. వీనిని ఈ విధంగా మీరు అర్థం చేసుకోవాలి.

| | |
|---|---|
| **కర్మేంద్రియాలు 5 :** | వాక్కు, చేతులు, కాళ్ళు, జననేంద్రియము, గుదము. |
| **జ్ఞానేంద్రియాలు 5 :** | చెవి, చర్మము, కన్ను, నాలుక, ముక్కు. |
| **తన్మాత్రలు 5 :** | శబ్దము, స్పర్శ, రూపము, రసము, గంధము. |
| **ప్రాణవాయువులు 5 :** | ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన. |
| **అంతఃకరణములు 4 :** | మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము. |

మొత్తము 24. ఈ 24 గాయత్రీ మంత్రములో ఉన్నటువంటి అక్షరములు. గాయత్రీమంత్రము ఇంకొక జన్మ ఇచ్చేడటువంటి మంత్రము అని ఎందుకంటామంటే మీరుగా (నేను) భావించబడుతున్నటువంటి ఈ 24ని గురువుకి సమర్పించుకొనేడటువంటి టెక్నిక్ నేర్పుతుంది.

ఇంతేకాక ఈ శరీరంలో చేతనత్వము ఒకటుంది. చిత్కళ ఒకటి ఉంది. దానికి 16 కళలు ఉంటాయి. ఆ 16 కళలు గురువు యొక్క కళలుగా మార్చుకోవాలి. అందుకే వీనిని దత్తుని యొక్క, గురువు యొక్క, దత్తావతారము యొక్క 16 కళలు అంటాము. అంతేకాని 3 తలలు, 6 చేతులుగల దత్తమూర్తిగా భావించవద్దు. సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు,

సర్వసమర్థుడైన గురువుకి మనమిచ్చిన పేరు దత్తుడు. ఆ గురువు యొక్క చిత్కళలతో నా యొక్క 16 కళలను కూడ కలుపుతాను అనేది షోడశీవిద్య. షోడశకళా ప్రపూర్ణుదయినటువంటి చేతనత్వమే జగద్గురువు. శ్రీకృష్ణునికే ఆ పేరు ఉన్నది. ద్వాపరయుగంలోని చనిపోయినటువంటి ఆ కృష్ణశరీరము కాదు. ఆ శరీరములో ఉన్నటువంటి కళలు. అవి ఈనాడు ఉన్నాయి. ఈ 16 కళలని శ్రీ యంత్రము ద్వారా కూడా మనము పూజిస్తూ ఉంటాము. అక్షింతలు వేసి పూజ చేస్తే కదులుతుందా యంత్రము? ఉపయోగించుకొంటేనే కదులుతుంది. ఆ విధానం తెలుసున్నవాడు నేర్పుతాడు.

మనలో ఉన్నటువంటి 24 జడాత్మకమైనటువంటి ఈ ప్రాకృతిక శక్తులు, మనస్సులో ఉన్నటువంటి 16 శక్తులు, ఈ రెంటిని అనుసంధానం చేయాలి. ఎలా? కలుపుకోవడాన్కి మన దగ్గర ఉన్నటువంటి విధానమేమిటి? జడపదార్థము ఉంది. ఈ శరీరము ఉంది. ఈ శరీరంలో చేతనత్వం ఉంది. అది వేరుగా ఉంది. మనం వీటిని యోగం చెయ్యాలి. దానికి ఋషులు ఒకే ఒక అక్షరం చెప్పారు.

**తస్యవాచకః ప్రణవః**

ఓం అనే అక్షరంతోనే కలపడం జరుగుతుంది. ఈ 'ఓం'ని ఎలా ఉపయోగించుకోవాలి? ఏ మంత్రం చేసినా 'ఓం' పెట్టకుండా, 'మంత్రము' భారతీయ సాంప్రదాయములో వేదధర్మములో నిషిద్ధము. ఓంకారము ఉచ్ఛారణ చేయకుండా ఏదేని మంత్రమును ఉపయోగిస్తే అది తాంత్రిక సాంప్రదాయానికి వెడుతుందే తప్ప వేదధర్మానికి విరుద్ధమంటారు పెద్దలు. ఎందుచేత? ఆ 'ఓం'కారము కూడా మీరే కనుక.

అంటే ఏమిటి? ప్రతి ఒక్కనికి మెలకువగా ఉన్న స్థితి (జాగ్రదావస్థ), కలలస్థితి (స్వప్నావస్థ) గాఢనిద్రాస్థితి (సుషుప్తావస్థ) ఉన్నాయి. వీనిని ఉపయోగించుకోవడమే యోగమంటే. అదే "ఓం".





జాగ్రదావస్థలోనే మనకి స్మృతి లేకపోతే, ఇక స్వప్నావస్థ యొక్క స్మృతి, సుషుప్తావస్థ యొక్క స్మృతి ఎలా వస్తుంది? మీ సిలబస్ అదే. ఓం అనేదటువంటి మూడు అక్షరాలు (అ, ఉ, మ)లో మానవజాతి యొక్క సమస్త ఆధ్యాత్మిక సిలబస్ ఉంది. ఓం అని ఎప్పుడు అన్నా మీరు మీ జాగ్రదావస్థను మార్చుకోగలుగుతున్నారా? మీ స్వప్నావస్థను మీరు మార్చుకోగలుగుతున్నారా? మీ సుషుప్తావస్థను మార్చుకోగలుగుతున్నారా? అది గుర్తుంచుకొని ఓం......

నా యొక్క స్థూలశరీరంలో ఉండేదటువంటి జాగ్రదావస్థ ఉంది. అది మీకూ ఉంది. మీకూ ఉంది. అలా ఎనిమిది వందల కోట్ల మానవజాతి ఉంది. మానవజాతే కాక గ్రహాలు ఉన్నాయి. జంతువులు ఉన్నాయి. ఇవన్నీ కూడా విరాట్ స్థూలజగత్తు. ఈ విరాట్ స్థూలజగత్తుతో మనకి సంబంధం కావాలి. మీ యొక్క మెలకువ, అందరి యొక్క మెలకువతో కలసి ఉండాలి. ఈ విరాట్ ప్రపంచంతో, గ్రహాలతో కలవటాన్నే హిరణ్యగర్భుడు, విరాట్ స్థూలము అంటాము. మనం దిక్, వ్యాపకత్వం చెందాలి. ఇక్కడ కూర్చుని ఉన్న మీకు సూర్యుడిలో, అంగారకగ్రహములో, విశాల అంతరిక్షములో, సుదూరనక్షత్రాలలో ఏం జరుగుతుందో తెలియాలి. అదీ మన సిలబస్. అదీ మన లక్ష్యము. మీ ద్వారా విరాట్‌తో సంబంధం ఉండాలి. ఇదెలా సంభవం?

టీ.వీ. చిన్నదే. అందులో జీటీవీ, ఈటీవీ, జెమినీ టీవీ వస్తోంది కదా. ఏం కావాలో స్విచ్ నొక్కుకోవడం నేర్చుకోవాలి. చిన్న టీవీ సెట్ అనే పిండాండాన్కి, విశాల అంతరిక్షంలో ఉన్నటువంటి ప్రసారాలు, ప్రచారాలు అనే బ్రహ్మాండంతో సమన్వయం ఎలా జరిగిందో, ఈ శరీరంలోనే, ఈ జాగ్రదావస్థలోనే మనము విశాల జాగ్రద అంతరిక్షంతో సంబంధం పెట్టుకోవచ్చు అని భారతీయ ఋషి సాంప్రదాయం చెబుతోంది. ఈ సంబంధం పెట్టుకొనేదటువంటి టెక్నిక్ మనం మర్చిపోకుండా ఉండడాన్కి ఓం తరవాత భూర్ అంటాము. అంటే జాగ్రదావస్థలో విశాలత్వము.

భువః - సూక్ష్మజగత్తుయొక్క మాస్టర్ కంట్రోలు. (స్వప్నావస్థలో విశాలత్వము)

స్వః - వీటన్నిటికీ వెనకాతల ఉన్న కారణశరీరము. విరాట్ కారణశరీరము యొక్క 7 స్థాయిలను పట్టుకోవడం. (సుషుప్తావస్థలో విశాలత్వము.)

**ఓం భూర్ భువః స్వః**

అంటూ గాయత్రీ మంత్రాన్ని ఉచ్చరిస్తూ మీరు చేస్తున్నటువంటి ఈ స్థూల, సూక్ష్మ, కారణ సాధనలు మిమ్ము ప్రకృతి యొక్క విరాట్ స్థూల, సూక్ష్మ కారణాలతో లింక్ అప్ చేస్తుంది. ఈసారి గాయత్రీమంత్రాన్ని కాజువల్‌గా ఉచ్చారణ చేయవద్దు.

అంతటి విరాట్ స్వరూపంతో సంబంధం పెట్టుకోవడాన్కి, మనకి ఒక పనిముట్టు, ఒక అపరేటస్, ఒక ప్రయోగశాల కావాలి. ఆ ప్రయోగశాలే మానవ శరీరాలు. అందుకే 'శరీరమాద్యం ఖలుధర్మసాధనం' అన్నారు పెద్దలు. దేవతలు కూడా భౌతికశరీరం పొందాలనుకొనే కారణం ఇదే. లేబొరేటరీ లేకుండా ఎంత పెద్ద సైంటిస్ట్ అయినా మాత్రం ఏం చేయగలడు? ఆ లేబొరేటరీలోని పనిముట్లు గుర్తుచేసుకొని వాటిని ఉపయోగించుకొంటేనే గాయత్రీ మంత్రము పలుకుతుంది. పూర్వకాలము ఋషులు ఆ గాయత్రీ మంత్రాన్ని ఉపయోగించుకొని ద్విజత్వాన్ని పొందారు. భారతదేశంలో గాయత్రీమంత్రాన్ని కొన్ని వేల సంవత్సరాల బట్టి, కొన్ని కోట్లమంది చేస్తున్నా ఋషిస్థాయికి చెందినవారుగా ఒక దయానంద సరస్వతి, ఒక శ్రీరామశర్మ ఆచార్య మాత్రమే ఋషులుగా మనకు కన్పిస్తున్నారు. దీనికి కారణం మన శరీరంలోని 24 పనిముట్లను ఉపయోగించుకోకపోవడమే.

టీవీలో ఉన్నటువంటి అన్ని ఛానల్స్‌ని ట్యూన్ చెయ్యటాన్కి రిమోట్ కంట్రోలరులో కొన్ని నంబర్లు ఉంటాయి. అలాగే మనకి 24 నంబర్లు ఉన్నాయి. (కర్మేంద్రియ, జ్ఞానేంద్రియ, తన్మాత్ర, ప్రాణ, అంతఃకరణాలు).





ఈ 24 నంబర్లలో మీరు ఏ నంబరు నొక్కుకుంటే, ఆ ఛానల్‌తో మీకు అంతరిక్షంలో లింక్ అవుతుంది. ఇపుడు గాయత్రీ మంత్రము ఎందుకంత గొప్ప మంత్రము అంటామో అర్థమయి ఉంటుంది. గాయత్రీ చెయ్యకుండా ఇంకోటి చేస్తామంటే సిలబస్ మారిపోతుంది. ఎమ్మెస్సీ చదవకుండా ఎమ్.ఏ. చదువుతాను మాష్టారు, మీరు కెమిస్ట్రీ చెప్పండి అంటే ఎలాగ? ఎమ్.ఏ. అంటే సిలబస్ మారిపోతుంది. అంచేత మీరు ఇది ఉపయోగించుకోవలసిందే. మీకు ఈ విశాలత్వం రావాలంటే, ద్విజత్వము రావాలంటే మన శరీరం ద్వారా బ్రహ్మాండంతో లింక్ పెట్టుకోవాలంటే ఇది తప్ప వేరే మార్గము లేదు.

**ఓం భూర్ భువః స్వః తత్సవితుర్వరేణ్యం**
**భర్గోదేవస్య ధీమహిధియోయోనః ప్రచోదయాత్।**

ఈ సమన్వయం చేయడాన్కి టీవీ ఆన్ అవడాన్కి ప్లగ్ పాయింట్ కావాలి. పిన్ చేసుకోవాలి మీరు.

త్రీ పే ప్లగ్ ఉంటుంది కదా. మూడు పిన్నులు పెట్టుకొంటే, ఆ కరంటు అందులోకి ప్రవహించడం మొదలెడితే, పిండాండ - బ్రహ్మాండ సమన్వయం కుదురుతుంది. కనుక ఇక్కడ త్రీ పిన్ పాయింట్ హ్రీం శ్రీం క్లీం పెడతాము. అంచేత దాన్ని కూడా కలుపుకొని, మంత్రం

**ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం**
**తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి**
**ధియోయోనః ప్రచోదయాత్.**

ప్లగ్ పెట్టాము. కరంటు ఫ్లో అవుతోంది. బాగానే ఉంది. సర్క్యూట్ కంప్లీట్ కాలేదు. సర్క్యూట్ కంప్లీటు అవటానికి ఈ మూడు వైర్లూ మళ్ళీ బయటకు వెళ్ళాలి. సర్క్యూట్ కంప్లీట్ అవ్వాలి కదా! అంచేత ప్రచోదయాత్ అన్నాక మరల

హ్రీం శ్రీం క్లీం ఓం ఇదీ మంత్రము.

**ఓం భూర్ భువః స్వః హ్రీం శ్రీం క్లీం**

**తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి**

**ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం ఓం**

కాని దీని వల్ల ఎంత వరకు వచ్చింది? టీవీ ఆన్ అయింది. కాని ఇక్కడ ట్రాన్స్‌మిషను లేకపోతే ఏమి లాభము? ఆ ట్రాన్సుమిషను ఎక్కడ నుండి వస్తోంది? గురువు దగ్గర్నుంచొస్తోంది. గురువు దగ్గర నుంచి వచ్చే ట్రాన్సుమిషన్‌ని, ఈ 16 కళలను పట్టుకొనే బీజమంత్రము 'శ్రీం' అనే బీజమంత్రము. భారతదేశంలోని ప్రతివ్యక్తికి పేరు ముందు శ్రీ అని చేర్చుకోవడం ఒక సాంప్రదాయము. ఆడవారు శ్రీమతి అంటే శ్రీ ఉన్నవారు అని, శ్రీ అంటే గురు అనుగ్రహం ఉన్నవాళ్ళు అని. షోడశ కళలు గురించి తెలుసున్నవాళ్ళు అని. కాని మనం అసలు శ్రీం అంటే మర్చిపోయాము.

'శ్రీ' గురించి చెప్పే విద్య 'శ్రీవిద్య'. శ్రీ గురించి చెప్పేడటువంటి సూక్తము, శ్రీ సూక్తము. 'ఓం' అంటే ఎలాగయితే జాగ్రద. స్వప్న, సుషుప్తి అవస్థలో, అలాగే 'శ్రీం' అనగానే చేతనత్వాన్ని నేను, 16 కళలు కలిగినటువంటి చేతనత్వమే నేను అని గుర్తురావాలి. 16 కళలు. పూర్ణిమ నుండి అమావాస్య వరకు 15 కళలు. పూర్ణిమ నాడు ఉండేటువంటి కళ శ్రీకళ. దానిని ఉపయోగించుకోవడమే శ్రీవిద్య అంటే. ఈ 15 కళలకి మనము 15 అక్షరాలు ఉపయోగిస్తాము.

**క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం స క ల హ్రీం.**

తరువాత '**శ్రీం**'. ఇది మొత్తం సిలబస్.

సాధనావిధానము : ప్రతిరోజు నిద్రలేచి, పళ్ళు కూడ తోముకోకుండా, కళ్ళు కూడ తెరవకుండా పడుకున్న చోటే కూర్చుని ఒకసారి మంత్రాన్ని ఉచ్చారణ చేయాలి. ఈ మంత్రాన్ని ఉచ్చారణ చేయడాన్కి ముందు ఏిలా నాటుకోవాలి (పై భావాన్ని). నేను మూడు సార్లు ఉచ్చారణ చేస్తాను. ఈ





మంత్రాన్ని మీరు స్వీకరించండి. ఈ మంత్రము నేను చెప్పేదేం కాదది. ఋషులు చెప్పినటువంటి మంత్రము. ఈ గాయత్రీ మంత్రము నేను కనిపెట్టింది కాదు.

భూర్ భువః స్వః అనే వ్యాహృతులు నేను కనిపెట్టినవి కాదు. హ్రీం శ్రీం క్లీం అనేది నేను కనిపెట్టింది కాదు. ఈ షోడశీవిద్య నేను కనిపెట్టింది కాదు. ప్రపంచంలో ఎన్నో యుగాల బట్టి ఉంది. దాన్ని మళ్ళా మనం తిరిగి ఉపయోగించుకొంటున్నాం అంతే. ఒక టేపు రికార్డరులోంచి ఇంకో టేపు రికార్డరులోకి రికార్డు అవుతోంది. ఇప్పుడు మీరూ టేపురికార్డరే, నేనూ టేపు రికార్డరే. ఈ టేపురికార్డరులోకి ముందు రికార్డు అయింది. మీకు తరవాత రికార్డు అవుతోంది అంతే తేడా. కాని రికార్డు అయినటువంటి దానిని ఉపయోగించుకోగల్గాలి. ఎలా?

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**

ఎవడు అతను? సర్వజ్ఞుడు.

ఎవడు అతను? సర్వవ్యాపి.

ఎవడు అతను? సర్వసమర్థుడు.

ఆ గురువు యొక్క అనుగ్రహము, ఈ శబ్దతరంగాల ద్వారా మీలోకి ప్రవేశిస్తోందనే భావన చేసుకోండి. రెండు కర్మేంద్రియాల నుండి అలా లోపలికి హృదయంలోకి దిగుతోందన్న భావన చేసుకోండి. రికార్డు చేసుకోండి.

ఇప్పటినుంచి మీరందరూ ఈ ఆధ్యాత్మిక విద్య స్టూడెంట్స్.

**ఓం భూర్ భువః స్వః హ్రీం శ్రీం క్లీం**

**తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి**

**ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం ఓం**

**క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం**

గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వసమర్థుడు. గురువు కోసము మీరు ఎక్కడా వెతకాల్సిన పనిలేదు. ఇక్కడే ఈ క్షణంలోనే మీ అర్తిని అతడు అర్థం చేసుకోగలడు. ఈ గురువు ద్వారా నేర్చుకొన్నదేమిటి అంటే స్థూల, సూక్ష్మ కారణశరీరాల యొక్క విరాట్ సంబంధము. పిండాండ బ్రహ్మాండ సమన్వయము గాయత్రీ మంత్రము ద్వారా, షోడశీ విద్య ద్వారా నేర్చుకొంటున్నాం మనం. ఈ నేర్చుకొనేది మనం నిరంతరం మననం చేసుకోవడాన్ని, ఇపుడు మీ హృదయాలలో నాటుకున్నటువంటి 52 అక్షరాలు ఉన్నటువంటి మంత్రము ఆధారము.

నా అనుభవంలో అర్థమయినదేమంటే గురువుల యొక్క అనుగ్రహాన్ని ఆకర్షించగలిగేదటువంటి ఒక విచిత్రమైనటువంటి శక్తి ఈ అక్షర సముదాయానికి ఉంది. కొంచెం దాన్ని ఉపయోగించుకోవడం నేర్చుకోవాలి.

ప్రతీవాళ్ళింట్లోనూ టీవీలు ఉండొచ్చు. కాని ఎవరు వాళ్ళ వాళ్ళ టీవీలు ఆన్ చేసుకుంటారో వాళ్ళకి ప్రోగ్రామ్స్ వస్తాయి. ఆన్ చేసుకోకపోతే రావు. ఏ స్విచ్‌ని. ఏ టీవీని ఆన్ చేసుకోవాలి? పిండాండము. ఈ శరీరాన్ని ఆన్ చేసుకోవాలి. శరీరమాద్యం ఖలు ధర్మసాధనం. ఈ శరీరము లేకుండా అసలు ధర్మసాధనే లేదు. అందుకని ఈ శరీరానికి ఇంత ప్రాముఖ్యత.

ఈ శరీరాన్ని ఇంత జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఎందుకు అంటే, టీవీలో ఏదో ఒక స్క్రూ పోయిందనుకోండి, ఒక ఛానల్ రావటం లేదనుకోండి, ఆ ఛానల్ వరకు మనకు ఆ టీవీ ఉపయోగపడదు. అలాగే ఈ శరీరం కూడా. ఈ శరీరాన్ని ఎలా పోషించుకోవాలి మనం? దీన్ని ఎంత ఎంత జాగ్రత్తగా మనం పోషించుకోవాలో చెప్పేదే ఇందాక నేను చెప్పినటువంటి మంత్రము.

24 స్థూల శరీరంలో ఉన్నటువంటి పాయింట్స్, 16 చేతనత్వములో ఉన్నటువంటి పాయింట్స్‌ని మనం ఈ సిలబస్‌లో అర్థం చేసుకోవాలి.






మొత్తం ఆధ్యాత్మిక విద్య యొక్క సిలబస్ మీరు తెలుసుకోవాలంటే ఏమిటంటే జాగ్రద, స్వప్న, సుషుప్తావస్థలలో ఉన్నటువంటి 24 పాయింట్స్. ఈ శరీరంలో ఉన్నటువంటి పాయింట్స్‌ని, చేతనత్వము, 16 చేతనత్వ కళలతో కలుపుట.

దీనికి మొదటి అడుగులు ఎలా వేస్తాం?

నిద్ర లేచిన దగ్గర్నుంచి, నిద్ర పోయేంత వరకూ కూడ మీరు సాధకులుగా మారితేనే ఫలితాలొస్తాయి. ఏ క్షణంలో అయినా లింక్ పోతే రిజల్ట్సు రావు.



(7-1-99న సుకృతానిలయంలో మాష్టారు వివరించిన జగజ్జనని శ్రీ మహా యోగేశ్వరీదేవి ధ్యానవిధానము)

ఓం...ఓం...ఓం....

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**
**గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవే నమః**

**అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్**
**యత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః**

**ఆయాతు వరదాదేవి అక్షరేబ్రహ్మావాదిని**
**గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే.**

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం**
**భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్**

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం**
**భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్**

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం**
**భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్**

## 60 రోజుల విశేష కాలము

**(ఈ సాధన మీరు ఏ రోజైనా మొదలు పెట్టి ఆ రోజు నుండి 60 రోజులు వరకు చేయాలి. మీకు వీలైనంత పాటించగలిగే నియమాలను పెట్టుకోండి.)**

గురువుల యొక్క అనుగ్రహానికి, భారతదేశములో పుట్టినటువంటి మనకి ఓ విచిత్రమైనటువంటి అవినాభావ సంబంధం ఉంది. ఆ అవినాభావ సంబంధం మనం కొంచెం స్పష్టంగా అర్థం చేసుకొని, ఈ అతి ముఖ్యమైనటు





వంటి 60 రోజుల కాలము ఒక యంత్రమువలె మనం పని చేసుకొంటూ పోవాలి. మనమందరమూ ఆ విశాల మైనటువంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలి.

ఆ కార్యక్రమము ఏమిటో, ఆ కార్యక్రమము యొక్క ఉద్దేశ్యం ఏమిటో చాలా సార్లు రకరకాలుగా మనం చెప్పుకొన్నా, ది ఫైనల్ అస్సాల్ట్, ఇది చివరి 60 రోజులు కౌంట్ డౌన్ బిగిన్స్ అని మీరు అనుకోవచ్చు, ఆధ్యాత్మిక జగత్తులో. దాని గురించి మీకు కొంచెం అవగాహన ఏర్పరుచుకొని ఒక సుశిక్షితమైనటువంటి సైనికులవలే ఈ 60 రోజుల కాలాన్ని పూర్తిగా నాకిచ్చేయండి. డైరెక్ట్‌గానే అడుగుతున్నాను నేను. పూర్తిగా ఇచ్చేయండి నాకు. అ పూర్తిగా నాకు అడిగిన కాలంలో మీరు చేసేటటువంటి ఉద్యోగధర్మాలు, మీ కుటుంబ బాధ్యతలు వదిలేసి అని అర్థం. **అది మానేసి కాదు.**

## 24 కోట్ల సంవత్సరాలకు వచ్చే అద్భుత అవకాశం

పరీక్షలు వచ్చినపుడు అల్లరి చిల్లరగా తిరిగేటటు వంటి స్టూడెంట్సు కూడా ఎక్కడో అక్కడ టైమ్ సంపాదించుకొంటారు. మనం బ్యాంకుల్లో వాటిల్లో ప్రమోషన్సు వాటి కోసం చదువుకొంటూన్నప్పుడు మామూలుగా టైమ్ లేకపోయినా కూడా మనకి ఎక్కడో అక్కడ టైమ్ దొరుకు తుంది, ఆ ప్రమోషన్ కోసం చదవటానికి. అలాగ 24 కోట్ల సంవత్సరాల తరవాత వచ్చినటువంటి ఈ అద్భుతమైనటు వంటి అవకాశం, మీరు ఏదో పిచ్చి కారణాలు చెప్పి, ఒంట్లో బాగోలేదు, కాళ్ళు నొప్పిగా ఉంది, తలనొప్పిగా ఉంది, మా అమ్మాయి ఊరు వెళ్ళాలి. మా అబ్బాయి పరీక్షకు చదువుకొంటున్నాడు, టెన్త్ క్లాస్ పరీక్షలు కదా!

మీరు కొంచెం ఆలోచించండి, ఆఫ్టరాల్ మన మానవజీవితంలో ఒక సంవత్సరానికి మీరు ఇస్తున్నటువంటి విలువ, టెన్త్ క్లాస్ పరీక్షలంటే. 24 కోట్ల సంవత్సరాల తరవాత మీకు ఇది వస్తోంది అని నేను చెప్తూవుంటే, దేనికి

మీరు ప్రాముఖ్యత ఇవ్వాలి అన్నది మీ యొక్క దృక్పథంబట్టి, నేను మిమ్మల్ని కొంపడను, మీరు ఇదే చేయండి అనను, నాకు ఇది ఇంపార్టెంట్ అనిపిస్తోంది. మీకు ఏది ఇంపార్టెంట్ అనిపిస్తోందో నాకు తెలీదు. కాని మీకు కనక ఇది ఇంపార్టెంట్ అనిపిస్తే, దయచేసి ఈ 60 రోజులు పాటు, ఇవాళ నుంచి మీ మిగతా అన్ని కోరికలు ప్రక్కన పెట్టేయండి. చెప్పింది చెప్పినట్టు చేసుకొంటూ వెళ్ళిపోదాం.

**యజ్ఞము కాదు, యజ్ఞము వెనకాతల ఉన్నటువంటి తపస్సు ముఖ్యం**

24 వేల కుండీలతో నాకు తెలిసున్నంత వరకు అసలు ప్రపంచ చరిత్రలోనే పురాణాలలోనే యజ్ఞం జరగలేదు. చేస్తాం మనం. యజ్ఞం జరగడం పెద్ద కష్టంకాదు. మీరు ఆశ్చర్యపోవచ్చుగాని ఎల్లుండే మనం పెట్టేనుకోవచ్చు, అవి జరిగిపోతాయవి. అదేం పెద్ద కష్టం కాదు. మీరు టీవీలో 15 ఎనౌన్స్‌మెంట్స్‌ని ప్రతీ 15 నిమిషాలకి ఎనౌన్స్ చేసి 24 వేలమంది వచ్చి మీరు యజ్ఞం చేసేసుకోండి అంటే చేసేసుకుంటారు, ఏం ఉంది అందులో? మీరు అసంభవం అనుకొంటారా అది, అసంభవమా అది? చాలా ఈజీగా చేసెయ్యొచ్చు. కాని ఒక యజ్ఞకుండీ వెనకాతల ఉన్న తపస్సు, అది చాలా ముఖ్యమైనది.

ఒక గాయత్రీ యజ్ఞానికి, దానికీ కావలసినటువంటి స్థితిలో కనీసం 24 వేల మంత్రజపం ఉంటే తప్ప జపం చెయటానికి వీలు లేదు. కానీ మనకి ఒక అద్భుతమైనటువంటి వరం ఉంది. అనేకమంది ఋషులు అనేక మంత్రాలను సూక్ష్మజగత్తులో స్థాపించి ఉంచారు. అనేక రకరకాల మంత్రాలు, గాయత్రీ మంత్రమే అంటంలేే. ఏ మంత్రం అయినా సరే కోట్ల కోట్ల సంఖ్యలో జరుగుతోంది. హనుమాన్ చాలీసా లక్ష పారాయణ, లలితా సహస్రనామం లక్ష పారాయణ, విష్ణు సహస్రనామం లక్ష పారాయణ. అన్నీ లక్షలే, కోట్లే చూస్తోనే ఉన్నారు కదా! ఇది మన భౌతిక జగత్తులో మంత్రాల యొక్క శక్తిని





ఉపయోగించుకోవటం చాతకానటువంటి, యాంత్రికమైన ప్రక్రియ తెలిసిన వ్యక్తులు చేస్తో ఉంటే, మరి సూక్ష్మజగత్తులో దాని శక్తి తెలుసున్నటు వంటి ఆ మహామేధావులు, ఆ మహా మహర్షుల యొక్క ప్రయత్నాన్ని మీరు అంచనా వెయ్యలేరు. చేస్తున్నారు వాళ్ళు వాళ్ళ ప్రయత్నాలు. దాన్ని మనం క్రిందకి దింపుకోవాలి.

**5 కోట్ల అనుగ్రహ మాలామంత్రము**

దాన్ని క్రిందకి దింపుకోవటానికి మనం ఒక విశేషమైనటువంటి ప్రయత్నం చెయ్యాలి. 5 కోట్ల అనుగ్రహ మాలామంత్రం.

అనుగ్రహ మాలామంత్రం, ఎందుకు దానికి ఆ పేరుపెట్టాం మనం?

గురువు యొక్క అనుగ్రహం ఎప్పుడూ గూడా కళ్ళ ద్వారా వస్తుంది. కన్నుల ద్వారానే గురువు యొక్క ఆ పశ్యంతీ, పరాస్థితిలో వచ్చేడటువంటి అనుగ్రహం మీకు లభిస్తుంది. కన్నుని ఉపయోగించుకోవటానికి ప్రపంచంలో 3 శక్తులు పనిచేస్తో ఉంటాయి. ప్రకృతికమైనటువంటి శక్తులు, ప్రాకృతిక మైనటువంటి శక్తులు. ఆ 3 శక్తులు లేకపోతే కన్ను ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే సూర్యుడు, చంద్రుడు, అగ్ని. ఈ 3 లేవనుకోండి ప్రపంచంలో, కళ్ళు ఉన్నా ఒకటే. చీకటి, గాఢాంధ కారంగా ఉంటే, కళ్ళు ఉండి ఏం చేసుకుంటాం మనం? సూర్య, చంద్ర, అగ్నిలోచన.

ఈ సూర్యుడు, చంద్రుడుకు సంబంధించినటువంటి గాయత్రీ అనీ, సూక్ష్మగాయత్రీ అనీ రెండు మహామంత్రాలు మనకి వేదాలలో లభిస్తో ఉంటాయి. సూక్ష్మగాయత్రీనే షోడశీమంత్రం అని గూడా అంటూ ఉంటాం.

అంచేత గాయత్రీ, గాయత్రీ యొక్క సూక్ష్మ ప్రేరణాశక్తి. సూర్యుడు, చంద్రుడు. ఈ రెండిటికి మధ్య ఉన్నటువంటి అగ్ని. అందుకే సంధ్యాకాలంలో అగ్ని, దీపం జ్వలిస్తూ ఉంటాం మనం.



Mission RK
SSS, Hyderabad.
Phone: 23834478

ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం

తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి

ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం ఓం

క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం

## కృష్ణ చైతన్యపు కౌంటర్‌పార్ట్ జగజ్జనని మహా యోగేశ్వరీదేవి

ఈ మంత్రం యొక్క 5 కోట్లు మంత్రజపం అవ్వాలి. ఈ 5 కోట్ల మంత్రజపం అవటానికంటే ముందు ఈ అనుగ్రహ మాలామంత్రానికి ధీటైనటువంటి ఒక అద్భుతమైనటువంటి జగజ్జననీశక్తి - మహాయోగేశ్వరీశక్తి శ్రీకృష్ణచైతన్యం యొక్క కౌంటర్‌పార్ట్. ఏ విధంగా అయితే శివ-పార్వతులు ఒక యుగ్మమో, బ్రహ్మ-సరస్వతి ఒక యుగ్మమో, విష్ణువు-లక్ష్మీ ఒక జంటో, ఈ యోగమాయ-యోగేశ్వరుడు! యోగేశ్వరి - యోగేశ్వరుడు ఒక యుగ్మం. శ్రీకృష్ణుణ్ణే యోగేశ్వరుడని కూడా పిలుస్తూ వుంటాం. ఆ శ్రీకృష్ణ చైతన్యానికి సంబంధించినటువంటి ఆ శక్తిని మీరు అవగాహన చేసుకోవాలి.

ఆ శక్తి యొక్క స్వరూపం మీకు ఇచ్చాను. ఆ మంత్రం వెనకాతల ఉన్నటువంటి స్వరూపం గూడా అదే. దాన్ని ధ్యానం చేయటం నేర్చుకోవాలి మీరు, దాన్ని ఉపయోగించుకోవటం నేర్చుకోవాలి మీరు. ఎలా ఉపయోగించుకుంటారు? ఆ స్వరూపాన్ని, ఆ జగజ్జనని అయినటువంటి ఆ మహాయోగేశ్వరీ స్వరూపాన్ని మీరు గమనించుకోండి.

## ఏడు శిరస్సులు సూర్యకిరణాలకు, శరీరంలోని శక్తి కేంద్రాలకు ప్రతీక

7 శిరస్సులు ఉన్నాయి. మధ్య ఉన్నటువంటి శిరస్సు ఆకుపచ్చ రంగులో ఉంది. దాంతరవాత ఇటువేపు నుంచి అటువేపు వరకూ, వైలట్ నుంచి రెడ్. అంచేత ఆ వైలట్ నుంచి రెడ్ ఉన్నటువంటి సూర్యుడు యొక్క కిరణాలయొక్క అవతరణ, యోగమాయ! ఆ శక్తి కనక మీలో ప్రాదుర్భవించాలి





అంటే ప్రకృతిలో జరిగేటటువంటి ఈ ఏడు కిరణాల యొక్క అద్భుతమైనటు వంటి సామంజస్యం మీరు అర్థం చేసుకోగలగాలి. ఈ ఏడు కిరణాలే ఏడు గ్రహాలుగా మారుతూ ఉంటాయి. ఈ ఏడు గ్రహాలుగా మారినటువంటి కిరణాలే మన శరీరంలో ఏడు శక్తి కేంద్రాలుగా మారతాయి. ఈ ఏడు శక్తి కేంద్రాలే 5 జ్ఞాన, కర్మేంద్రియాల యొక్క కేంద్రాలు, సెంటర్సు, మనస్సు, బుద్ధిగా మారుతోఉంటాయి.

అంచేత ఈ మహాయోగేశ్వరి అనేది ఒక దేవి కాదు. మనము మన భారతీయ సాంప్రదాయాన్ననుసరించి ప్రకృతిలో ఉన్నటువంటి అతి సహజ మైనటువంటి, సర్వజనీనమైనటువంటి సంబంధ బాంధవ్యానికి ఒక ఆకృతి ఇచ్చాం మనం. మనం ఇచ్చామా , మనమేం ఇవ్వలే, అది ప్రకృతిలో ఉన్నది. ఋషులు ఒక అద్భుతమైనటువంటి విధానాన్నిచ్చారు. అదే మూర్తి స్వరూప నిర్మాణం ప్రకృతిలో ఉన్నటు వంటి ఏడు శక్తులు, ఆ ఏడు శక్తులు ఎక్కడ ఎక్కడ ఉంటాయి?

## ప్రకృతిలోని శక్తులకు, మానవశరీరానికి ప్రతీక జగజ్జనని రూపము

మన శరీరంలో? 5 వేళ్ళు, అరచేయి, పైచేయి. మళ్ళా ఏడు. మన శరీరాన్ని చూసుకొంటే రెండు కళ్ళు, రెండు చెవులు. రెండు కళ్ళు, ఒక నోరు, మళ్ళా ఏడు. కాలును చూసుకుంటే ఐదు వేళ్ళు, మళ్ళా ఈ ఎముక, ఈ ఎముక, మళ్ళా ఏడు. ఈ ఏడు యొక్క అద్భుతమైనటువంటి సామంజస్యానికి మీరు భగవంతుడ్ని నమ్మాల్సిన పనిలే, కంటికి కనిపించనటువంటి దేవుడ్ని ఆరాధించవలసినటువంటి పనిలే. మీ ఎదురుగుండా ఉన్నటువంటి శరీరమే. దేహో దేవాలయప్రోక్తః ఇది మీరు వివరించాలి.

## క్రొత్త మంత్రము కాదు, మహాభారత యుద్ధంలో కీలితం చేయబడింది

ఒక క్రొత్త మంత్రాన్ని మనం అందివ్వటం లేదు, ఒక తంత్రవిద్యని మనం అందివ్వటంలేదు. మన శరీరములో ఉన్నటువంటి శక్తులనే, ఈనాడు

ప్రపంచానికి అందివ్వవలసినటువంటి బాధ్యత ఉన్నది. ఇది కీలితం చేయబడింది. ఇన్నాళ్ళు ఎందుకు చెప్పలేదు గురువులు? కీలితం చేశారు. ఇది చేసింది కూడా ఆ కృష్ణుడే, ఆ జగద్గురువే, మహాభారత యుద్ధంలో.

ఎందుకు మహాభారత యుద్ధం జరిగిందో మహా మహా పండితులు ఏ కారణాలు చెప్తున్నారో నాకు తెలీదు కాని, నాకు వచ్చినటువంటి అనుభూతి, నేను అర్థం చేసుకున్నది ఏమిటంటే కేవలము మహాభారత యుద్ధము సంకల్పశక్తితో మనుష్యుల మీద ఆధిపత్యము చెలాయించేడటువంటి వ్యక్తులు ఉండకూడదు! మనం మహాభారతాన్ని గనక జాగ్రత్తగా గమనిస్తే, భీష్ముడికే కాదు ఇచ్ఛామరణం ఉన్నది, అందరికీ ఇచ్ఛామరణం ఉంది.

ఎంత అద్భుతమైనటువంటి ఆ రిథమ్, ఆ ఇచ్ఛామరణము బేలన్స్ చేసేవారంటే, దుశ్శాసనుడ్ని నేను చంపుతాను అని భీముడు అంటే భీముడే చంపాలి, ఇంకోడు చంపటానికి వీలులేదు. ఒకే నక్షత్రంలో పుట్టినటువంట ఐదుగురు మహా బలశాలురు, పంచపాండవులతో ఢీలైన వాళ్ళే వాళ్ళు కూడా. దుర్యోధనుడు, కీచకుడు, బకాసురుడు, భీముడు, ఇంకోడు జరాసంధుడు. వీళ్ళల్లో మళ్ళా ఒక అద్భుతమైనటువంటి బేలన్స్ ఉంది, ఏంటా బేలన్సు, ఎవడి చేతిలో ఒకడు చచ్చిపోతాడో మిగతా ముగ్గురూ కూడా చచ్చిపోతారు. వాడొక్కడే బ్రతుకుతాడు.

అంచేత ఇచ్ఛామరణం ఒకడికున్నట్టా? ఆ కాలంలో అందరికీ ఉంది. మన అవగాహనా లోపం, భీష్ముడికేదో, గొప్పదనం ఏమిటంటే ఇచ్ఛామరణానికి ఒక లక్ష్యం ఏర్పరుచుకున్నాడు, మిగతా వాళ్ళకి కోపము, తాపముతో వాళ్ళ యొక్క ద్వేషాల యొక్క ప్రతీకార జ్వాలతో వాళ్ళు చేసుకున్నటువంటి నిర్ణయాలు మాత్రమే ఉన్నాయి తప్ప, ఆఖరికి ద్రోణాచార్యుడితో సహా. కాని భీష్ముడికి ఏంటి తేడా అంటే ఒక తండ్రి యొక్క సుఖం కోసమో, దాని కోసమో. ఏదో, అది రైటా తప్పా, ఇప్పుడు కూర్చుని మనం 5000 సంవత్సరాల తరవాత





అనాలసిస్ చేయటం తప్పు, మన పూర్వీకుల గురించి. నేను అనాలసిస్ చేయటానికి కూడా నేను ప్రయత్నించటంలే.

**అంతరిక్షంలోని యోగమాయాశక్తి భూమిపై అవతరణ**

నేను మీకు చెప్పదల్చుకున్నది ఏంటి అంటే శ్రీకృష్ణ అవతార పరిసమాప్తి ఏ క్షణాలలో అయినదో ఆ పరిసమాప్తి తరవాత ఇది మళ్ళా ఉపోదయం. ఖచ్చితంగా ఈ 2000 A.D లో.

ఏ కార్యక్రమాలను సీల్ చేసేశాడో శ్రీకృష్ణుడు, జగద్గురువు, ఏ జగద్గురువు? యోగమాయా శక్తిని ఉపయోగించుకొన్నటువంటి జగద్గురువు. ఎలా, నిన్ను చంపేడటువంటి శక్తి ఆవిర్భవించింది అని కంసుడికి చెప్తుంది, యోగమాయే. అంతరిక్షానికి వెళ్ళిపోతుంది, శ్రీకృష్ణుడికంటే ముందు పుట్టినటువంటి శక్తి. అంతరిక్షానికెళ్ళిపోయి ఏం చేస్తుంది? శ్రీకృష్ణుడికి నిరంతరం సహకరిస్తూఉంటుంది. ఆ యోగమాయా శక్తి . ఎక్కడ ఉంది. అంతరిక్షంలో ఉంది.

ఈనాడు మన మీద ఉన్నటువంట బాధ్యత. అర్థం చేసుకొండది మీరు. ఆ యోగమాయా శక్తిని అంతరిక్షంలోనుంచి భూమిమీదకు దింపుతున్నారు. అది మర్చిపోయి మీరు 24000 కుండీలు, అనుగ్రహనగరు నిర్మాణం గురించి ఆలోచిస్తే, మీకు అవగాహనా లోపం అది. మరి యుగసైనికులే లక్ష్యాన్ని మర్చిపోతే ఎట్టా? అందుకే ఈ క్లాసులు. జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరి శక్తిని ఏకైక అఖండ జగద్గురు సత్తా ఉనిక మనం పూర్తి అవగాహన చేసుకొన్నాకే 24,000 కుండీయ యజ్ఞం నిర్ణయించుకొందాం.

**ఏడు శిరస్సులు**

చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ప్రకృతిలో మనిషిక ఉపయోగపడేవి ఏడు మాత్రమే ఉన్నాయి. అవి ఏడు మన శరీరంలోనే ఉన్నాయి. రెండు చెవులు ఆకాశతత్వానికి సంబంధించినవి. రెండు నాసికారంధ్రాలు పృథ్వీ

తత్వానికి సంబంధించింది. రెండు కళ్ళు అగ్నితత్వానికి సంబంధించింది. నోటిలోని నాలిక జలతత్వానికి సంబంధించినది. వీలన్నిటిని ఆవరించి ఉన్న చర్మం స్పర్శ, వాయుతత్వం. మొత్తం మళ్ళా ఏడేగా. ఈ ఏడు గోళకాలు, సూర్యుడు యొక్క ఏడు కిరణాలకి మధ్య ఉన్నటువంటి సంబంధాన్ని ఈ జగజ్జనని అయినటువంటి మహాయోగేశ్వరీ దేవి మనకి తెలుపుతుంది.

### ఆయుధాల ద్వారా ప్రాకృతిక శక్తుల గుర్తింపు

ఎలాంటి సంబంధం ఉంది, దాన్ని మీరు అర్థం చేసుకోండి. మళ్ళా ఒక బొమ్మని చూసేసి ఏడు తలకాయల్ని పట్టుకోకండి మీరు. ఏడు తలకాయలు లేవు ప్రకృతిలో ఎక్కడా. ఏడు తలకాయలున్నది చూస్తే మ్యూజియంలో పెడతాం మనం. అంతకంటే దానికి విలువేం ఇవ్వం. కాని అక్కడ విలువ ఎక్కడుంది, ఫలానా స్వరూపం రాముడిదా, ఫలానా విగ్రహం శ్రీకృష్ణుడిదా అని ఎలా తెలుస్తుంది? ఎవరూ ఫొటోలు తీయలేదు. రాముడు ఎలా ఉండేవాడో, కృష్ణుడు ఎలా ఉండే వాడో ఎవడికీ తెలియదు. కృష్ణుడు అనేసరికల్లా ఏం గుర్తొస్తుంది మనకి. మురళి గుర్తొస్తుంది, నెమలి పింఛం గుర్తొస్తుంది. మహా అయితే చక్రం గుర్తొస్తుంది. ధనుర్బాణాలు ఖచ్చితంగా గుర్తురావు. ధనుర్బాణాలుంటే ఖచ్చితంగా కృష్ణుడు కాదు, రాముడు. అంటే దేవతాశక్తులను మనం దేని ద్వారా గుర్తిస్తున్నాం, వాళ్ళ చేతిలో ఉన్నటువంటి ఆయుధాల ద్వారా గుర్తిస్తున్నాం.

దుర్గాదేవి, లక్ష్మీదేవి ఎలా తేడా తెలుస్తుంది, చేతిలో ఉన్న ఆయుధాలు. లక్ష్మీదేవి చేతిలో నాకు తెలుసున్నంత వరకూ ఎప్పుడూ కత్తిని చూడలేదు నేను. దుర్గాదేవి చేతిలో ఎప్పుడూ కమలాన్ని చూడలే నేను. చూడం కూడా. అంచేత ఈ దేవతా శక్తులు మనకి ఎక్కడ మనం గమనించుకోవాలి. ఆ దేవతాశక్తుల్ని మనం ఎలా ఉపయోగించుకోవాలి అంటే వాళ్ళ చేతులు చూడండి.





### గురువుల అనుగ్రహాన్ని భూమిపై దింపే బాధ్యత

ఏం ఉంది ఆ యోగమాయ చేతిలో? మొట్టమొదట అభయము. వరదానము. మధ్య ఉన్నటువంటి ఆ ఆకుపచ్చని శరీరము. ఆ ఆకుపచ్చని శరీరము ఈ అనుగ్రహ మాలామంత్రం జపము చేస్తున్న వాళ్ళు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకొని చేయండి. రేపట్నుంచి ఇక్కడ ఒక గంటసేపు మీరు చేయాల్సి వస్తుంది. మేము ఇంటి దగ్గర చేసుకుంటాం సార్! ఇంటి దగ్గర పిల్లల్ని చదివించుకోవచ్చు కదా, ఓపెన్ యూనివర్సిటీలు వచ్చాయి, ఎందుకు మీరు అనవసరంగా పిల్లల్ని స్కూలుకి పంపిస్తున్నారో నాకు తెలీదు. అంచేత ఆ పిచ్చి పిచ్చి ఆలోచన్లు మానేయండి. ఇక్కడకి రావాల్సిందే. మాకు వీలు పడదు సార్! థాంక్యూ రాకండింక. రాదల్చుకుంటే కష్టపడండి. సాధనకు మీరు కేటాయించుకున్న అరవై రోజులు. ఇరవైనాలుగు కోట్ల సంవత్సరాలలో ఒక సారే వస్తుంది. మీరు పిచ్చి పిచ్చి వంకలు పెడితే నేనేం చేసేది? నాకు టైమ్ ఉండాలి కదా! మరి ఇవాళే చెప్పింది రేపు చెప్పటానికి నాకు టైమ్ ఉండదు కదా! అంచేత మీరు రెగ్యులర్‌గా ఉండాల్సిందే. ఎప్పుడు వీలుంటే అప్పుడు. ఎలా వీలుంటే అలా. ఏం చెప్పాలనుకుంటే అది. ఏం చెప్తానో, ఎలా చేయాలో మనకు తెలీదు కానీ, గురువుల యొక్క అనుగ్రహం, భూమి మీద దింపేటటువంటి బాధ్యత మన మీద వుంది.

అవతారాన్ని దింపేటటువంటి బాధ్యత ఋషుల మీద ఉండేది. ఎందరో ఋషులు ప్రాధేయపడి, ఆ భగవంతుడ్ని, ఆ విష్ణుదేవుడి యొక్క శక్తిని ఆరాధిస్తేనే, అది క్రిందకి దిగుతుంది. మమూలుగా దిగేది కాదు. భూదేవి వెళ్ళి మొరపెట్టుకోపోతే, దేవతలు వెళ్ళి మొరపెట్టుకోపోతే, ఖచ్చితంగా అవతారం రాదు. మొరపెట్టుకోమూ, అంటే అర్థం ఏంటన్న మాట నీకు ఆ వేడి, మీకు బాధ లేదన్నమాట. బాధపడితే ఖచ్చితంగా మొరపెట్టుకుంటారు. అంచేత బాధలేని వాళ్ళని బాధపడండి. బాధపడండి అంటంలో అర్థంలేదు. బాధున్న వాళ్ళని అడగక్కర్లే, పరిగెడతారు వాళ్ళు. అంచేత మీకు బాధుందో

లేదో నాకు తెలీదు, నాకు బాధ ఉంది. సాధనలు చేసుకోవాలని ఉంది. కాని నా బాధకు మీరు అడ్డురాకండి. నేను కోరుకునేది అదొక్కటే. నేనేదో చేసుకొంటూ పోతాను, కాని ఆ చేసుకొనేడటువంటి దాంట్లో ఈ అవగాహన ముందు అర్థం చేసుకోండి. ఈ అనుగ్రహ మాలామంత్రము,

**ఓం భూర్భువః స్వః హ్రాం శ్రీం క్లీం**

**తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి**

**ధియోయోనః ప్రచోదయాత్ హ్రాం శ్రీం క్లీం ఓం**

**కఏఈలహ్రీం హసకహలహ్రీం సకలహ్రీం శ్రీం**

ఈ మంత్రానికి ఆవిడే స్వరూపము. ఈ మంత్రము, ఆవిడ కలిసి ఎవరవుతారు, మీరే అవుతారు. మీరే. ఎక్కడో వెతుక్కోకండి, ఆ శక్తి ఎక్కడో ఉంటుంది కాబోలు, ఆ అనుగ్రహం ఎక్కడో వస్తుంది కాబోలు, మీరే డాక్టర్లవుతారు, ఐదేళ్ళు కష్టపడితే. బాధపడుతూ ఉంటూ ఏం చేయాలో తెలియనటువంటి వాడు రేపు బాధపడుతున్న వాళ్ళకి అనుగ్రహం చూపిస్తాడు, డోంట్ వర్రీ అయామ్ హియర్, కొసిపారేస్తానని. జ్ఞానము! ఆ జ్ఞానము ఎలా సంపాదించుకోవాలో అర్థం చేసుకోండి ఈ మంత్రము ద్వారా. దిగుతుంది ఇక్కడ. ఇక్కడ అంటే ఇక్కడే అని కాదు. ఇక్కడే అని నేను ఎందుకు అంత గొప్పగా చెప్పుకోవాల్సి వస్తోంది అంటే అసలు ఈ అవగాహన నాకు ఎక్కడా కనిపించటంలే.

ఎన్ని సార్లు మొత్తుకున్నా మీరు కూడా పూర్తిగా అవగాహన చేసుకోలేక పోతున్నారు. ఎలాస్టిక్‌లాగా మీ ప్రవర్తన అవుతోంది. రబ్బరులాగా సాగుతారు, భలేగా ఉంది మాష్టారు! నేను అలా ప్రక్కకు తిరుగుతాను, మళ్ళా అక్కడే. అందరూ ఎలా ఆలోచిస్తారో మీరూ అలాగే ఆలోచిస్తారు. ఇది చాలా సహజం. అంచేత దానికెవరూ మీరు బాధపడక్కర్లే. మనం చేయలేకపోతున్నాము అనే బాధుండాలి తప్ప, చేయలేకపోయాము అనేడటువంటి బాధక్కర్లే. అంత





ఈజీగా చేయగలిగితే ఇంక గొప్పేముంది? అంచేత ఆ ఏడు మొహాలు చాలా జాగ్రత్తగా చూసుకోండి.

మీ యొక్క కుడివేపు నుంచి ఆ జగజ్జనని అయినటువంటి ఆ శ్రీమహాయోగేశ్వరీ దేవి యొక్క మొహాలలో మూలాధారం దగ్గరనుంచి సహస్రారం వరకూ ఆ ఏడు శిరస్సులూ మన శరీరంలో ఉన్నాయి. ఆ ఏడు, రంగులు కూడా తెలుస్తూనే ఉన్నాయి కదా! ఎరుపు, ఆరంజ్, కాషాయము, పసుపు, మధ్యన అనాహతం, గ్రీన్ కలర్‌లో కనిపిస్తోంది ఆవిడ మొహం. ఆ గ్రీన్ కలర్‌లో కనిపిస్తూన్నటువంటి మొహం మీదే మీరు కాన్సన్ట్రేట్ చేయాలి. జాగ్రత్తగా అందుకు సాధనలో ఈ అనుగ్రహ మాలామంత్రంలో మీరు జాగ్రత్తగా గమనించుకోవల్సింది అది.

ఏంటక్కడ ఆ గ్రీన్ కలర్‌లో మీరు చూడాల్సింది, ఎలా గుర్తిస్తాం ఆ శక్తిని అని చెప్తున్నాను కదా నేను. ఎలా శక్తిని గుర్తిస్తాం, చేతులు. సీ ద హేండ్స్. ఆ అనాహత చక్రము, విశ్వవ్యాపకమైనటువంటి. ఆ సర్వజనీనమైనటువంటి శక్తి. రెండే లక్షణాలున్నాయి దానికి. అభయము, వరాలివ్వటం.

### అభయము, వరదానము

ఫండమెంటల్ బేసిస్, భగవంతుడి దగ్గరికి మీరు వెళ్ళినపుడు, భారతీయ సంస్కృతి చాటి చెప్పేదేమిటి అంటే, అభయం, Fearlessness. ఇంక భగవంతుడి దగ్గరకి వెళ్ళాక కూడా మీలో భయాలు ఉన్నాయి అంటే, నెర్వస్‌నెస్ ఉంది అంటే, బాధలు ఉన్నాయి అంటే మీరు భగవంతుడి దగ్గరికి వెళ్ళలేదు.

కుంపటి దగ్గర కూర్చున్నారు మీరు, వేడితగలటంలేదు అంటే అది కుంపటి కాదు, అది కుంపటి బొమ్మ అయిఉంటుంది. It doesn't matter. కానీ కుంపటి దగ్గరకు వెళ్ళానా లేదా ఎలా తెలుస్తుంది, ఆ ఆకుపచ్చరంగు చెబుతోంది మీకు.

ఆకుపచ్చరంగు Vitalityని చూపిస్తుంది ప్రకృతి యొక్క ధర్మాన్ని చూపిస్తుంది, గ్రోత్‌ని చూపిస్తుంది. ఎక్కడెక్కడ ఎదుగుదల ఉంటుందో, అక్కడక్కడ ఆ సర్వజనీనమైనటువంటి అభయము, వరము ఉంటుంది. మీలో గ్రోత్ ఉంది కదా! గోళ్ళు పెరుగుతున్నాయి, జుట్టు పెరుగుతోంది, వయస్సు పెరుగుతోంది. పెరుగుతున్నాయి, పెరుగుదల ఎక్కడెక్కడుందో అక్కడక్కడ ఆకుపచ్చ. అందుకే పచ్చగా ఉన్నారంటారు. చెట్టు పచ్చగా ఉందంటే లైఫ్ ఉన్నట్టేగా అక్కడ. అది అవగాహన చేసుకోండి.

మరి అవగాహన చేసుకొని మీరేం చేయాలి? ఆ లక్షణాలు మీలో ఉండాలి. మీ దగ్గర కొచ్చిన వాళ్ళకి మీకు చేతనయినంతగా అభయమివ్వండి. మీకు చేతనయినంతగా వరాలివ్వండి. ముందు మీరు ఇవ్వటం మొదలెట్టండి. ఇవ్వటం మొదలెట్టండి. First learn to give. నాటు, కోసుకో. ముందు నాటాలి కదా మరి, విత్తనాలు అయిపోతాయి. మేం నాటం అంటే పంట రాదు. ఫస్ట్ పాయింట్ అది. దాన్ని అక్కడ గమనించుకోండది. అనాహత చక్రము, సర్వవ్యాపకమైనటువంటిదది.

ప్లస్ ఆ అనాహత చక్రం ఇంకో పని కూడా చేస్తోంది. మన శరీరంలో మన జీవితానికి కావలసినటువంటి బ్లడ్ సర్క్యులేషన్ దాని వల్లే జరుగుతోంది. ఆ హార్ట్ లేకపోతే బ్లడ్ సర్క్యులేషనే లేదు, గమనము. ఎంత గమనము, ఒక్కసారి అలా కొట్టుకొని అలా వెళితే 6000 మైళ్ళు వెళుతుందట మన శరీరంలో నెత్తురు. 6000 మైళ్ళు, తెలిసే చెప్తున్నాను ఆ మాట. మన శరీరం ఉన్నది ఎంత, ఆరడుగుల వాళ్ళం అనుకొందాం మనం, అభ్యంతరం ఏం లే, అనుకోవటంలో ఏముంది, ఆరడుగుల వాళ్ళం కాకపోయినా. కొంత మంది ఉన్నారేమోలెండి. కానీ అడుగులేగా! అవి మైళ్ళు అవి.

అంచేత ఇంత చిన్న శరీరమైనా కూడా మన సంపర్కక్షేత్రాలు 6000 మైళ్ళ దూరం వరకూ అంటే పృథ్వి దాటిపోతుంది. పృథ్వి యొక్క డయామీటరు





4000 మైళ్ళే, డయామీటరు. అంచేత దీన్ని బట్టి ఊహించుకోండి మీరు సర్వత్రా వ్యాపించగలిగేదటువంటి, ఆ సర్వజనీనమైనటువంటి వరదము, అభయము.

## ఐదు లక్షల మంది సాధకులు

ఇంకాస్త పై కొస్తే ఏమున్నాయి ఆవిడ చేతిలో? అందరికీ ఫోటోలు ఇస్తే ఇచ్చెయ్యండి, చూసుకొంటూపైకి వెళదాం. అంచేత ఆ అనుగ్రహ మాలామంత్రాన్ని మళ్ళా జాగ్రత్తగా వినండి. ఈ లోపల అది వచ్చేలోపల. ఇదే అది. శబ్దానికి, రూపానికి తేడా లేదు. మళ్ళా ఆ తేడాని మీరు మీ మనసులో పెట్టుకోకండి. అనుగ్రహ మాలామంత్రమే ఆ జగజ్జనని, ఆ యోగేశ్వరి. అది ఎలా అవుతుంది అన్న సంబంధ బాంధవ్యాలను పట్టుకోవడమే మన సాధన. మొదట మీరు అది నేర్చుకోండి. అలాంటి 5 లక్షల మంది మనకి తయారవ్వాలి.

## ఒక మాలజపం - 5 రూపాయలు అంశదానం

5 లక్షల మంది తయారవటానికి నేనేం చెప్తున్నాను మీతో, మన పరివార్‌లో ఉన్నటువంటి వాళ్ళు, రోజుకి ఒక మాల చేయాల్సిందే. 5 రూపాయలు ప్రక్కన పెట్టాల్సిందే. దీనికి మాత్రం కన్సెషన్‌లేదు. మన పరివార్ అంటున్నానేను. మన పరివార్‌లో. ఇలా చేసిన వాళ్ళు మన పరివారే అవుతారు. అది కూడా అంతే కదా!

## బాణాలు - ధనుస్సు ( ఇంద్రియాలు - లక్ష్యము)

అనాహత చక్రము నుంచి రెండవ చేయి చూడండి. ఏముంది రెండో చేతిలో బాణాలు, ధనుస్సు, అంతేగా! ఈ ధనుస్సు, బాణాలు చూడండి, ఏమున్నాయక్కడ, 5 బాణాలున్నాయి. ధనస్సు ఉంది. సాధన చేస్తున్నాం మనం,

**ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం**

**తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి**

**ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం ఓం**

**క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం**

ఈ మంత్ర శబ్దములు, ఈ రూపమూ ఒకటే. అది మాత్రం మీరు గుర్తుంచుకోండి, ఎలా అవుతుందో మెల్లిమెల్లిగా మీకే అర్థమవుతుంది, అదే దర్శించటం అంటే, దేవతా సాక్షాత్కారం అంటే. మంత్రాక్షరానికి, ఆ స్వరూపానికి మధ్య సంబంధం మీరు ఏర్పరుచుకొనగలగటం.

ఇంకాస్త పైకి వెళితే అభయము, వరద దగ్గర్నుంచి, ధనుస్సు, బాణాలు. ధనుస్సు శరీరము. బాణాలు మన 5 ఇంద్రియాలు. లక్ష్యశుద్ధి లేకుండా ఈ ఇంద్రియాల్ని మనం ఉపయోగించుకుంటున్నాం.

ఆకలేసింది - అన్నం తింటున్నాం. దోమలు కుడుతున్నాయి - టార్టాయిస్ వెలిగించుకొంటున్నాం. మెలకువ వచ్చింది - నిద్రలేచాం. లేచాం గనక పని చేస్తున్నాం. ఆకలేస్తుంది గనక ఉద్యోగం చేస్తున్నాం. ఏమీ లక్ష్యము లేదు. 5 ఇంద్రియాలు వాటి పని అవి చేసుకొంటూ పోతున్నాయి.

ధనుస్సు! ఏమిటీ ధనుస్సు, మన శరీరమే. శరీరమనే ధనుస్సులో ఈ 5 బాణాలను మీరు ఎక్కుపెట్టాలి. పెట్టి ఏం చేయాలి, ఏంటా 5 బాణాలు, 5 ఇంద్రియాలు ఉన్నాయి కదా! 5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు, ఫైవ్ సెన్సెస్. వీటిని ఎక్కుపెట్టి ఉంచండి ఎప్పుడూ. Towards where? లక్ష్యము కొరకు. చాలా క్లియర్ కట్ లక్ష్యముండాలి. మన లక్ష్యమేంటని? మనం ఎందుకు చేస్తున్నాం ఈ అనుగ్రహమంత్రాన్ని? అసలీ అనుగ్రహ మంత్రాన్ని మనం అవిర్భవింపజేసుకోవాల్సిన అవసరం ఏముంది? దాన్ని కూడా గమనించుకోండి మీరు.





**సర్వమానవాళికి గురువుల అనుగ్రహం**

గురువుల యొక్క అనుగ్రహాన్ని సర్వ మానవాళికి అందించేడటువంటి ప్రయత్నం ఒకప్పుడు భగీరథుడు ఒక్కడే చేశాడు, గంగని దింపాడు. ఆయన దింపినటువంటి ఆ గంగ మూడు లోకాలలో ప్రవహించినా రకరకాల పేర్లతో మన భూమి మీద మాత్రము గంగా అనేడటువంటి పేరుతో ప్రవహిస్తోంది. భగీరథ ప్రయత్నం అంటాం దాన్ని. అంటే ఏంటి, ఒక ఇంపాజిబులిటీని పాజిబులిటీ చేశాడు. ఎందుకు పాజిబులిటీని చేయగలిగాడు, గురువులకి ఇష్టం అది. They want to do it. They want to bring it down.

అలాగే గురువులు వాళ్ళ అనుగ్రహాన్ని విపరీతంగా సూక్ష్మజగత్తులో పెట్టేసి ఉంచారు. దాన్ని క్రిందకి దింపటానికి మాత్రం ఎవడూ ఉపయోగించుకోవటంలే. షిర్డీ సాయి అదే చెప్తారు, నేను ఇవ్వదల్చుకున్నది, మీరు అడగలేదు. వెంకయ్యస్వామి అదే చెప్తాడు, ఎవ్వరైనా అదే మాట చెప్పారు. శ్రీరామశర్మ ఆచార్య అయితే ఇంకా అందంగా చెప్పాడు. చిరిగిపోయినటువంటి గొంగళీలో నాకు పనికొచ్చే ముక్క ఏదైనా ఉంటుందా అని 1985లో చెప్పాడు, ఇంకో మూడు సంవత్సరాలలో ఆయన శరీరాన్ని వదిలేస్తాను అంటే ఆయనకి వచ్చినటువంటి అనుభూతి అది. ప్రతీ గురువుకీ వచ్చినటువంటి ఆవేదన ఏమిటంటే వాడు ఏది చెప్తున్నాడో అది ఎవడూ వినటంలే.

**ప్రతి సాహసకృత్యము బాధ, త్యాగములతో కూడుకొన్నదే**

అనుగ్రహం ఉందా, నాకేం లాభం సార్? నా పనయిపోతుందా? వద్దు అది. ఇక్కడ, ఇక్కడకొచ్చి చేస్తున్న వాళ్ళు ఈ అద్భుతమైనటువంటి ఈ జగజ్జననిని సర్వమానవాళికి అందించడానికి చేసేడటువంటి ప్రయత్నం సాధారణమైనటువంటి ప్రయత్నము కాదు. కాని ప్రతి అసాధారణమైనటువంటి కృత్యము బాధతో కూడుకొన్నదే. త్యాగముతో కూడుకొన్నదే. తప్పదు.

కాని ఎందుకూ పనికిరానటువంటి ఎంత సాహసాలు చేస్తారో!

ఎవరెన్ను ఎక్కుతారు. ఎక్కి ఏంటిట అక్కడ? ఓహోహో అని పేపర్లో వేస్తారు. అంతకంటే చాలా గొప్పదైన పని ఇది, దాన్ని అర్థం చేసుకోండి. దానికి తగినటువంటి ఆ మానసిక స్థితిని మీరు సాధనకు నిర్ణయించుకున్న 60 రోజులు ఉంచుకోండి. తగ్గకండి, బేక్ అవుట్ అవకండి. ఉంచుకోండి, మిమ్మల్ని మీరు పాడుచుకోండి, మిమ్మల్ని మీరు గమనించు కోండి, మిమ్మల్ని మీరు తెలుసుకోండి. 60 రోజులేగా నేను అడిగేది, అంతకంటే మీరు చేయటానికి వచ్చినా అనవసరం. తరవాత ఏదో చేస్తామంటే అనవసరం. నాకు తెలీదు మాష్టారు, పరీక్షలు టైము మా పిల్లలకి. థాంక్యూ చేయకండి. నేనేం చేయలేను. ఈ టైమ్ నేను మార్చలేను కదా! పిల్లలికి పరీక్ష టైమ్ అయితే, మీకూ పరీక్ష టైమే. దాని గురించి మాష్టారు, మమ్మల్నేం చేయ మంటావ్, కొన్ని తగ్గించుకోనా? మానేయండి అసలు, తగ్గించుకోవడమెందుకు?

### బి వెరీ సీరియస్

కాని చేయదల్చుకొన్న వాళ్ళు బీ వెరీ సీరియస్. ముఖ్యంగా మన పరివార్ వాళ్ళకి డైరెక్టుగా నేను చెప్తున్నటువంటి మాటలు, కనీసము 108 సార్లు మీరు అనుగ్రహ మాలామంత్రము చేయాల్సిందే, మీ ఇళ్ళల్లో అనుగ్రహ మాలా మంత్రం ఉండాల్సిందే, రోజుకు 5 రూపాయలు ప్రక్కన పెట్టాల్సిందే, అంటే నెలకు 150 రూపాయలు. మీ సిగరెట్టు ఖర్చులుకంటే చాలా తక్కువ, సిగరెట్టు త్రాగే అలవాటు ఉంటే రెండు నెలలు సిగరెట్టు త్రాగడం మానేయండి. అదిచ్చినా చాలు. సరే, మేం ఒక్కళ్ళే ఇంట్లో చేస్తే చాలా, మా పిల్లలు చేయలేరు. చాలా మంచిది. మీ కుటుంబంలో ఒకడు బి.ఎ. చదివితే చాలు, మిగతా వాళ్ళని చదివించకండి. మీ బుద్ధి ఎంతలాగ భ్రష్టు పట్టిపోయింది అంటే, సిల్లీ లాజిక్ నేను చేస్తే చాలా? అందరి బదులు వీడు ఏదో చేసేస్తాడన్న మాట. ఏం చేయగలం? నువ్వు తింటే మీ పిల్లల కడుపునిండుతుందా?

### డైరెక్టుగానే అడుగుతున్నాను

అయితే మరి డబ్బో? స్కూల్లో ఫీజో? "5 వేలు కట్టాను మాష్టారు,





ఎల్.కే.జిలో సీటొచ్చేసింది!" హైదరాబాద్ నుంచి నిన్న ఎవరో వచ్చి అన్నారు. 5 వేలు. భలే ఆనందించాను నేను. కాని 150 రూపాయలు నెలకి, రోజుకి 5 రూపాయలు అంటే అంతేగా! అది చాలా ఎక్కువ అనిపిస్తుంది. అంటే మన భావనలో, ఎల్‌కేజీ సీటు పాటు చేయటంలే అనుగ్రహ మాలామంత్రం. భలే ఆనందం మనకి, అంటే అంత ఎదిగిపోయాం మనం. అనుగ్రహ మాలామంత్రం మనకి అంత తుచ్ఛంగా కనిపిస్తోంది. కొంచెం ఎదగండి మీరు. కుటుంబంలో ఎంత మంది ఈ దీక్ష తీసుకోగలిగితే కుటుంబ సభ్యులు అందరూ తీసుకోండి. ఒక్కళ్ళకి మాత్రమేనా? అందరికీ. మనవాళ్ళు, మన పరివార్ వాళ్ళు అందరికీ నేను ఇన్‌సిస్ట్ చేస్తున్నాను.

ఎప్పుడూ ఏమీ అడగలేదుగా నేను. ఈ 18 యేళ్ళు, 20 యేళ్ళల్లో మీరు చెప్పింది నేను విన్నట్టు గుర్తు. నేనేదో అడిగినట్టు నాకు గుర్తులేం లేవు. అడిగినా మీరు చేసినట్టు నాకు గుర్తులేదు. కాని ఇప్పుడు నేను డైరెక్టుగానే అడుగుతున్నాను. మీరు చెయ్యండి. చెయ్యని వాళ్ళు వదిలేయండి. చాలా స్పష్టం ఇది, ఇంక రేపట్నుంచి నేను అడుగుతాను, మీరు మొదలు పెట్టారా లేదా? 5 రూపాయలు ఇక్కడ తీసుకొచ్చి పెడితేనే. మళ్ళా మీరు జేబులో పెట్టుకొని వెళ్ళండి, అది వేరే విషయం. పెడితేనే క్లాస్. లేకపోతే నో క్లాస్. ఈ క్లాస్‌కి మీరు ఆ మాత్రం విలువ ఇవ్వలేకపోతే ఎందుకు? మా పరివార్ వాళ్ళు. కాని చూట్టానికి వచ్చే వాళ్ళు చూస్తే మాకేం అబ్జక్షన్ లేదు. క్రికెట్ ప్లే చేస్తున్నప్పుడు 22 వేల మంది చూడకపోతే అసలు ఆడాలనిపించదు. అంచేత చూసే వాళ్ళు ఉండాలి, అది వేరే విషయం. కాని మేము కూడా చూస్తాము అనకండి. కొంచెం సీరియస్‌కండి. ఇది ధనుస్సు అంటే.

### క్రొత్త విధానంలో 24 వేల కుండీల యజ్ఞము

ధనుస్సు అంటే అర్థం అయింది కదా! లక్ష్యం. ఈ లక్ష్యం కోసం. ఈ లక్ష్యము దేని కోసం? మీరు ఇస్తున్నటువంటి 5 రూపాయలు అనుగ్రహనగర్ నిర్మాణం కొరకు. చాలా జాగ్రత్తగా పదాలు వినండి. చాలా జాగ్రత్తగా, మళ్ళా

మాకు అర్థం కాలేదు మాష్టారు, మేము ఇలా అనుకుంటున్నాం మాష్టారు, వద్దు. నేను చెప్పింది చెప్పిందే. చాలా స్పష్టంగా చెప్తున్నాను, ఈ 5 రూపాయలు మీరు వేరుగా పెట్టేది, అనుగ్రహనగర్ కోసం ఉపయోగిస్తాం.

ఆ అనుగ్రహ నగర్‌లో 24 వేల కుండీల ఒక విశేషమైనటువంటి మహాకాల యజ్ఞము, దాని స్వరూపము కూడ ఇంకా మీకు తెలీదు. ఇపుడు మనం చూస్తున్నటువంట ఏ యజ్ఞ మంత్రాలు అందులో ఉపయోగించబడవు. చాలా క్రొత్తగా ఉంటుంది అది.

నాచురల్ కదా? ఒక క్రొత్తయుగం వస్తూంటే, క్రొత్త తరహాగానే వుంటుంది అది. మంత్రాలు ఇవే ఉండొచ్చు. ఇంగ్లీషే వాడొచ్చు. కాని కంప్యూటర్ పుస్తకాలు వస్తున్నాయి ఇంగ్లీషువాడేవి. ఏం అర్థమవుతుంది కంప్యూటర్ క్రొత్త సైన్సు? వాడేది ఇంగ్లీషు భాషే. కాని కంప్యూటర్ విజ్ఞానం తెలిస్తే తప్ప, ఆ ఇంగ్లీషు భాషలో ఉన్నటువంటి కంప్యూటరు కూడ మీకు అర్థం కాదు. అంచేత ఈ అనుగ్రహ మాలామంత్రాన్ని మళ్ళీ మళ్ళీ వినండి.

**ఓం భూర్భువః స్వః హ్రాం శ్రీం క్లీం**

**తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి**

**ధియోయోనః ప్రచోదయాత్ హ్రాం శ్రీం క్లీం ఓం**

**కఏఈలహ్రీం హసకహలహ్రీం సకలహ్రీం శ్రీం**

ధనుర్బాణాలు అంటే ఏమిటి? మన 5 ఇంద్రియాలను, మన శరీరాన్ని, దీని కోసం మనం వినియోగిస్తున్నాం. అనుగ్రహ మాలామంత్ర జపానికి, 5 రూపాయలు ప్రక్కన పెట్టటానికి, ఈ డబ్బుని అనుగ్రహనగర్ నిర్మాణానికి.

**పాశము - అంకుశము (ఆకర్షణ - నియంత్రణ)**

ఇది చేసిన తరవాత పాశము, అంకుశము. లలితా సహస్రనామంలో ఈ పాశాంకుశధర. సర్కస్ చూడడానికి వెడతాము. పెద్ద పెద్ద వాళ్ళు కూడ





వెడతారు. వయసులో పెద్దవాళ్ళు కూడ సర్కస్ చూడడానికి వెడతారు. చూశాక మనం చాలా ఎంజాయ్ చేస్తాం. సర్కస్‌లో మనకి చాలా ఆకర్షించేది ఏమిటి? పులులని, సింహాలని, ఏనుగులని మన వశం కానటువంటి క్రూరజంతువులని కూడ వాళ్ళు ఏం చేస్తారు? వశంలో ఉంచుకొంటారు.

అలాగే మీ మనస్సు రకరకాల వేషాలు వేస్తూవుంటుంది. సాధనకు కేటాయించుకున్న 60 రోజులు పాటు అంకుశం ఉంచుకోండి. అసలు ప్రక్కకి వెళ్ళనివ్వకండి. కాని మీ పనులు మీరు చేసుకుంటూ ఉండాలి. చూస్కోండి, అక్కడే ఆ అంకుశం యొక్క ఉపయోగం అవసరం. మీ కుటుంబంలో బాధ్యతలు వదిలెయ్య మనడం లే నేను. మీరు చేస్తున్నటువంటి ఉద్యోగాలు వదిలెయ్యమనడం లేదు. మీరు చేస్తున్న ఏ పనిని వదిలేయమనడంలేదు. అది కాక ఇది. ఎక్స్ట్రా టైమ్.

కనీసం నాలుగు గంటలు మీరు ఎక్కడ నుంచో అక్కడి నుండి పిండి తీసుకోండి. 4 అవర్స్ దీనికి మీరు ఉపయోగించాల్సి వస్తుంది. ఎలా ఉపయోగించుకోవాలో ఈ క్లాసుల్లోనే చెప్తూ ఉంటాను. రోజూ 6 టూ 9 చెప్తూనే ఉంటాను. సాధన చేయిస్తూనేఉంటాను. కలసి మనం ఇక్కడ చేస్తూనే ఉంటాం. ఇక్కడ ఉన్నటువంటి టేప్స్ అవీ మీరు ప్రక్క ఊళ్ళకు తీసుకువెళ్ళి, నెక్స్ట్ వీక్‌లో అదే యాంగిల్లో మీరు డెవలప్ చేయాల్సి వస్తుంది, అవగాహన చేసుకుంటూ.

అంకుశం ఏమిటి? మనస్సును లొంగదీసుకోండి. వినదు మనస్సు. చాలామంది ఈ అనుగ్రహ మాలామంత్రం గురించి నాకు చెప్తూ, మేము మధ్యలో మర్చి పోతుంటాము మాష్టారు, మేము ఎక్కడ ఉన్నామో. అంకుశం అక్కడ కావాలి. మరిస్తే ఎట్లా?

పాశము, ఆకర్షణ. ఆ ఋషుల ఆవేదన, ఆ ఋషుల యొక్క కార్యక్రమాలేంటో అర్థం చేసుకోవడానికి పాశము. రాగస్వరూప పాశాఢ్యా

క్రోధాంకారంకుశోజ్జ్వల. లలితా సహస్రనామంలో చెప్తాం. అంచేత ఆ గురువుల యొక్క కార్యక్రమానికి ఆకర్షణ పెంచుకోండి మీరు.

ఆ గురువుల యొక్క కార్యక్రమం ఏమిటి? మనం ఇక్కడ నిర్ణయించుకొందాం, చేద్దాం. ఇక్కడ చెప్పినట్టే చేయండి. నిర్ణీత 60రోజులలో ఒక్క రోజు కూడా మీకు ఖాళీగా ఉండదు. చాలా బిజీగా ఉండాల్సి వస్తుంది మీరు. ఆ పాశము, ఎలాగవుతే సినిమా చూడ్డానికి పరిగెడతారో, టీవీలో వాడేదో సిటీ ఛానల్ సాంగ్స్ ఎడ్వర్టయిజ్‌మెంట్ ఇస్తూ ఉంటాడు, చూశారో లేదో మీరు. రిక్షా వాడిని బాడుగకు వస్తావా? రాను. ఆటో వాడిని బాడుగకి వస్తావా? రాను. ఏంటిట, సిటీ ఛానల్ సాంగ్స్ చూడాలి.

అలాగే మీకు ఏ విధమైనటువంటి బంధాలు ఉన్నా, ఈ 60 రోజులలో వాటిని నడలించుకోండి. ఈ పాశంలో బంధింపబడండి. ఆ బయట ఉన్నటువంటి వాటిని అంకుశంతో పొడుచుకోండి. నిజంగా పొడుచుకొని మీరు ఒళ్ళు హరానం చేసుకోకండి. అలాంటి పిచ్చి పిచ్చి పనులు వద్దు. నేను చెప్పిన యొక్క భావాన్ని అక్షరాలా పట్టుకోండి.

### కమండలము - జపమాల

ఆ పాశము, అంకుశము తరువాత ఉన్నది కమండలము, జపమాల. అంతేగా? మాల, కమండలము.

మాల: అనుగ్రహ మాలామంత్రము. ఈ అనుగ్రహ మాలామంత్రము ఏ విధమైనటువంటి ఫలితాన్నిస్తుంది అన్నది, మీరు సాధన మొదలుపెట్టిన రోజు నుంచి 60వ రోజు తరవాత మాత్రమే చెప్పగలను నేను. అంత ఈజీగా నేను చెప్పలేను ఆ మాల యొక్క ఎఫెక్టు ఏమిటో. కమండలము యొక్క ఎఫెక్టు మీరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయండి.

కమండలము అనేది, నీటిని తెలుపుతుంది. నీరేం చేస్తుంది, సంస్కారాలను ప్రోదిచేస్తుంది. మనలో ఉన్నటువంటి మంచి సంస్కారాలను





నెమరేసుకోండి, అనేక జన్మల యొక్క పుణ్యఫలితము లేకపోతే ఇవాళ ఇది కూర్చుని మీరు వినరు. ఈ వాక్యాలు మీరు చదువుతూ ఉండరు.

*ఇది ఎవరికీ తెలియదు. నాకు తెలుసున్నంత వరకూ సంపూర్ణ సృష్టిలో, మానవజాతిలో ఇది మీరే వింటున్నారు. ఎంత మంది మీరు? మానవజాతి ఎంతుంది? అంటే అర్థం ఏంటి. సంస్కారాలు మీలో ఉన్నాయి. ఎక్కడెక్కడి నుంచో వచ్చారు మనుష్యులు. అందరూ ఒక ఊరు నుంచి కాదు కదా! ఈ టైమ్‌కే ఎందుకొచ్చారు? ఈ టైమ్‌కే మీరు ఎందుకు వింటున్నారు? సంస్కారాలు ఉన్నాయి కాబట్టి.*

మరి ఆ సంస్కారాలను ప్రోది చేసుకోకపోతే, దేవతేం చేయలేదు. మీరు స్వయంగా చేసుకోవల్సిందే. చెట్టు నాటాం. చాలా మంచి చెట్టు. మాష్టారు, ఎక్కడ్నుంచో తెప్పించాం మేం. ఈ భూమి మీద పండుతుంది. నాటారు. నేను నీళ్ళు పోయను. "నేచర్ ఈజ్ ఆల్వేజ్ రైట్" ఫార్ములా పనికిరాని దానికి ఉపయోగిస్తాం. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అంటే నీళ్ళు పోస్తే పెరుగుతాయనేది కూడా నేచరేగా! నీళ్ళు పోయకపోతే ఏమవుతుందది? అంతే. సంస్కారాలు మీలో ఉండక పోతే మీరు ఇక్కడికి రారు. ఇంత Serious గా దీనిని చదవరు. ఏదో పిచ్చి కారణాలు చెప్పు కుంటారు మీరు. ఎందుకూ పనికిరానటువంటి లాటరీ టికెట్స్‌కి ఎందుకూ పనికిరానటువంటి షేర్ మార్కెట్స్‌కి, ఎందుకూ పనికిరానటువంటి విభిన్న రకాలైనటువంటి జూదాలు పాటి ఇది చెయదా? సంస్కారాలని జాగ్రత్తగా పెంచుకోండి.

### సాధనకు నిర్ణీత 60 రోజుల్ని మీరు మిస్ అయితే గురువలేం నష్టపోరు

సాధనలో నాటబడుతోన్నటువంటి ఈ అనుగ్రహ మాలామంత్రం యొక్క విశేషమైనటువంటి శక్తి మీకు లభించవలసినటువంటి అనుగ్రహమే లేకపోతే మీరు ఇక్కడ ఉండరు. సింపుల్ లాజిక్. ఉన్నా మీరు ప్రోది చేసుకోలేకపోతే,

దాన్ని డెవలప్ చేసుకోలేకపోతే కేవలము 60 డేస్ అని చెప్తున్నాను నేను. ఆ 60 రోజులు మీరు 24 కోట్ల సంవత్సరాల నుంచీ జీవించి వస్తే ఈ మానవ శరీరాన్ని ధరించి ఇక్కడకు వచ్చి మీరు మిస్ అయ్యారనుకోండి నాకు బాధేస్తుంది. నేనేమీ నష్టపోను. దయచేసి గురువులేమీ నష్టపోరు. మీరు అది గుర్తుంచుకోండి. ఏమే నష్టపోరు.

మహాభారత యుద్ధంలో గూడా జగద్గురువు యొక్క దమ్ము ఏంటి అంటే పాపోయ్ యధేచ్ఛసి తథాకురు. చేస్తే చెయ్ యుద్ధం లేకపోతే పూనెయ్ అన్నాడు. ఎందుకు? నువ్వు చెయ్యకపోతే ఇంకొకడు చేస్తాడు. గ్యారంటీ అది ప్రకృతిలో. జరగవలసినటువంటి మార్పులు గ్యారంటీగా జరుగుతాయి. నీ ద్వారా జరుగుతుందా లేదా అన్నది నీ అదృష్టం. నేను చాలా సార్లు చెప్తాను నేను, యిప్పుడు గూడా అదే చెప్తున్నాను.

## షట్చక్ర దళాలకు అనుగ్రహ మాలామంత్ర అక్షరాలకి సంబంధం

అంచేత ఆ కమండలాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి. నీరు పోసుకోండి. ఈ సంస్కారాల్ని వదలకండి, ప్రొదిచేసుకోండి. ఈ అరవైరోజులపాటు మీరొక విచిత్రమైనటు వంటి తంద్రలో, అదో విచిత్రమైనటువంటి అనుభూతిలో, కొంచెం మీరు దూరం అయిపొండి ప్రకృతి నుంచి, డైలీ జీవితం నుంచి. మళ్ళా అక్కడ చెప్పాను కదా కామన్‌సెన్స్, నేను దూరం అయిపోయాను మీకు. వండి పెట్టను. మీరే వండుకోండి అన్నారనుకోండి, పిచ్చి పిచ్చివి వద్దు. ఆ బేలన్సే, సమత్వం యోగ ఉచ్యతే. అంచేత ఆ బేలన్స్ కోసం ఇది చెప్తున్నాను నేను, ఎక్కడ లొంగదీసుకోవాలో మీరు. అంచేత మాలా. కమండలం.

మాల ఏంటి, అనుగ్రహ మాలామంత్రమే. ఆ అనుగ్రహ మాలామంత్రంలో ఉన్నటువంటి 50 అక్షరాలకి మన శరీరంలో ఉన్నటువంటి 50 దళాలకి, షట్చక్రాలకి ఉన్నటువంటి సంబంధం అదీ కూడా మనం త్వరలోనే ఈ క్లాసెస్‌లోనే నేర్చుకుంటాం. అంచేత మీలో ఎవ్వరూ గూడా క్లాసులు మిస్





కాకండి. మిస్సయ్యే పరిస్థితులు వస్తాయి. వస్తే టేపులు పట్టుకోండి. ఇమ్మీడియట్‌గా, ఏ రోజు జరిగినటువంటి టేపు ఆ రోజు ప్రతీ వాళ్ళూ వినండి, నెమరేసుకోండి, దాన్ని చేసుకోండి. ప్రొద్దున్నా సాయంత్రం అని చెప్తున్నాను నేను. ప్రొద్దున్న సిక్స్ టు నైన్. ఈవినింగ్ సిక్స్ టు నైన్. సిక్స్ అవర్స్ క్లాసెస్. ఈ సిక్స్‌అవర్స్ క్లాసెస్‌లో ఋషుల యొక్క సంపూర్ణ జ్ఞానాన్ని నేను మీకు అందించటమే కాకుండా మీ ద్వారా, ఈ అనుగ్రహ మాలామంత్రం ద్వారా, ఈ జగజ్జనని యొక్క శక్తి ద్వారా సంపూర్ణ ప్రపంచానికి అందించటానికి కావలసినటువంటి ప్రణాళిక వాళ్ళే సిద్ధంచేసి ఉంచారు. మనం కళ్ళు మూసుకొని దాన్ని పాటించటమే. దానికి కావల్సినటువంటి కమండలం, దానికి కావల్సినటువంట మాలను సిద్ధం చేసుకుని ఇంకాస్త పైకి వెళదాం మనం. కొత్త సాధన మొదలు పెట్టదలుచుకొన్న వారు Tapes మానుండి పొందవచ్చు.

## ఢమరు - త్రిశూలము

ఢమరు, త్రిశూలము అదేనా? ఏమిటి అంతేగా ఢమరు, త్రిశూలం! వేదవిజ్ఞానానికి ఇవి సంకేతాలు. వేదవిజ్ఞానానికి ఇవి ఎలా సంకేతాలు? పాణిని శివుడు యొక్క తాండవ నృత్యంలో, ఆ ఢమరు నాదంలో, ఆ పద్నాలుగు నాదాలలో వ్యాకరణం ఎలా ఉద్భవించింది? వీటిని మనం తెలుసుకుందాం. తెలుసుకోవటమే కాకుండా ఆ త్రిశూలాన్ని గూడా మీరు అర్థం చేసుకోండి.

మూడు గుణాలతో ఏర్పడినటువంటి ఈ ప్రకృతిని ఎవడవుతే తన కంట్రోల్‌లో పట్టుకోగలుగుతాడో ప్రకృతి వాడికి వశమైపోతుంది. సంభవమే అది. అసంభవం ఏం కాదు. అది మీరు కొంచెం మీ మానసిక స్థితిని కొంచెం మీరు పైకి లేపుకోగలుగుతే. ఏమని పైకి లేపుకోవటం, మీరు సాధనకు కేటాయించుకొన్న 60 రోజులు నేనేమి కోరుకోను. జరిగినదాంట్లో యాంత్రికంగా చెప్పింది చెప్పినట్లు చేయండి అంతే. ఈ 60 రోజులే నేను మీకు కండిషన్ చెప్పేది. ఇవాళ నుంచీ including this day, అంటే రేపట్నుంచీ 59 రోజులే.

ఎల్లుండి 58 రోజులే. రోజులు తగ్గిపోతో ఉంటాయి. అంచేత జస్ట్ ఓ 60 days. కానీ 60 డేస్‌లో అరవై సంవత్సరాల అద్భుతమైనటువంటి ఫలితాన్ని మీకు కూలంకషంగా అందివ్వబడుతుంది. దానికి తగినట్టుగా, ఎందుకు ఇది రిపీటెడ్‌గా చెప్తున్నాను, వినేసి వెళ్ళిపోతే నేనేం చేయలేను. మీరు వెళ్లండి ఇంటికి, డిస్కస్ చేసుకోండి మీలో మీరు.

**వాళ్ళకు లేని ఇబ్బంది మీకెందుకుట?**

నేను మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను, వీలవుతే ఉండిపోండి. కానీ ఇక్కడ ఉండటానికి మాత్రమే. ఆహారానికి కానీ, మిగతా వాటికి ఇక్కడ వసతి లేదు. ఇప్పుడు కాలేజీలో చాలాచోట్ల మంచినీళ్లు దొరకవు. మా కాలేజీలోనూ దొరకవు. చాలాచోట్ల టాయిలెట్స్ ఫెసిలిటీస్ లేవు. మరి రెండు వేలమంది మూడు వేలమంది ప్రొద్దుట్నుంచి సాయంత్రం వరకూ చదువుకుంటున్నారు. మరి వాళ్లకు లేని ఇబ్బంది మీకెందుకుట ఇక్కడ. అర్థం చేసుకోండది. ఆ టెంపో.

రేపు ప్రొద్దున్న గూడా సిక్స్ టు నైన్. రేపు ఈవినింగ్ గూడా సిక్స్ టు నైన్. మీరు ఏం తింటారో ఎలా తింటారో, నో రిస్ట్రిక్షన్స్, నో రెగ్యులేషన్స్. ఇక్కడ మాత్రం మీకు మంచినీళ్లు గూడా ఉండవు. ఉండేదంతా ఏంటి అంటే లెక్చర్లు, వాయింపుడు అంతే. అంచేత ఆ ఢమరు,ఆ త్రిశూలము. దాన్ని అర్థం చేసుకోవటానికి మీకు రకరకాలైనటువంటి దాంట్లో కొన్ని విచిత్రమైనటువంటి విషయాలు కూడా మీకు అందివ్వటానికి ప్రయత్నం చేస్తున్నాం. మీ నుంచి నేను కోరుకునేది ఏంటీ అంటే ఇక్కడ నేను కొన్ని గంటల్లో చెప్పేది ఇళ్ళకు వెళ్ళాక బాగా నేర్చుకోండి. ఉదాహరణకి భాగవత సప్తాహం.

**మహాభాగవత సప్తాహం**

నేర్చుకున్న తరవాత మీరు ఆ మహాభాగవత సప్తాహంగా దాన్ని 7 రోజుల పాటు ఒక ఊరికి వెళ్లి చెప్పండి. ఆ చెప్పటంలోనే ఒక ఎగ్జిబిషన్‌కి కూడా తయారు చేస్తాం మనం. ఆ మహాభాగవతాన్ని ఈ ఆధునిక అనుగ్రహ





మాలామంత్రానికి అనుగుణ్యంగా ఎలా రూపొందుతుందో మీరే చూస్తారు దాన్ని. దానికి కావలసినటువంటి బొమ్మలు. దానికి కావలసినటువంటి ఎగ్జిబిషన్ అని చెప్తున్నాను కదా, మహాభాగవతం. అందులో పన్నెండు రకాలైనటువంటి initiations, పన్నెండు దీక్షలు. ద్వాదశరాశి దీక్షలు అని దాని పేరు. ఆ ద్వాదశరాశి దీక్షలు భారతదేశము యొక్క అతి విస్మృతి గర్భంలో దాగి ఉన్నటువంటి రహస్యమైనటువంటి దీక్షలు. ఆ దీక్షలు గూడా నేను మీకు చెప్పేస్తాను. మీ అదృష్టాన్ని మీరు ఊహించుకోండి. ఏం చేస్తారో, టైమొచ్చింది ఏం చేస్తాం, ఎపుడు ఎదురుగుండా ఉంటే వాళ్ళకే చెప్తాం. రామాయణంలో ఏడు దీక్షలు ఉన్నాయి. మహాభారతంలో పద్దెనిమిది దీక్షలు ఉన్నాయి. భగవద్గీతలో పద్దెనిమిది దీక్షలు ఉన్నాయి. ఇవి మన భారతీయ సంస్కృతికి మూలము. వీటన్నిటిని కూలంకషంగా వివరించేడటువంటి మూడు వేదాలు ఉన్నాయి. ఆ మూడు వేదాలను కలిపేడటువంటి నాలుగవ వేదం ఉన్నాయి. అదే త్రిశూలము.

**12 - 18 - 7 - దీక్షలు**

భాగవతంలోని పన్నెండు దీక్షలు, భగవద్గీతలోని పద్దెనిమిది దీక్షలు, రామాయణంలోని ఏడు దీక్షలు, మహాభారతంలోని పద్దెనిమిది దీక్షలు. ఇదంతా కాకుండా వేదవిజ్ఞానము. దీనికి కావలసినటువంటి స్లయిడ్స్, దీనికి కావలసినటువంట బొమ్మలు ఇవి కూడా మీరే తయారుచేసుకోవాలి. దానికి రెడీ కండి. ఇంట్రస్ట్ ఉన్నవాళ్ళని లాక్కురండి.

**మేం బాగానే ఉంటాం. పృథ్వీగ్రహం?**

చెప్పానుగదా, ఎంత మందైనా కూర్చోవచ్చుని. ఇక్కడ జాగా సరిపోకపోతే బైట కూర్చుందాం. బైట కూర్చోకపోతే ఎక్కడికో వెళ్ళిపోయి కూర్చుందాం. రావాలేకాని, వినాలనేకాని దానికేం ఉంది. భారతదేశములోని ఈ అద్భుతమైనటువంటి గ్రంధాల యొక్క ప్రతీ రహస్యము వివరింపబడుతుంది.

వింటే... దానవాగ్రణీ... వినకపోతే నేనేం చేసేది? కాని నేను చెప్పుకొంటూ పోతా. నేను చెప్పాను కదా, మీరెవ్వరూ కూర్చోకండి. గ్యారంటీగా నేను చెప్పుకొంటూ పోతా. చూసేవాళ్ళు పాపం అనుకొంటారు, ఈయనకేదో వెర్రి పట్టింది కాబోలు, పిచ్చి పట్టింది ఈయనకి. చెప్తాను, చెప్తాను, చెప్తాను అని, ఎవడూ వినకపోతే ఆయనే చెప్పుకొంటున్నాడు, అలా అనుకోకండి.

మీరు వినకపోతే దేవతలు ఉన్నారు, యక్షులున్నారు, గంధర్వులున్నారు, కిన్నెరులున్నారు. వాళ్ళకి చెప్పుకొంటాను నేను. కాని వాళ్ళకి చెప్పుకోవటం వల్ల ఒక చిన్న మార్పు ఏం వస్తుంది అంటే ఈ పృథ్వీగ్రహం ఎక్కడికెళ్తుందో మనకి తెలీదు. నేను, దానవులు, యక్షులు, కిన్నెరులు, గంధర్వులు బాగానే ఉంటాం. అంచేత అది అర్థం చేసుకోండి.

మీ యొక్క ఆ తపన కోసం, ఏమి మీరు మిస్సవుతూ పోతున్నారో, ఒక్క రోజు మిస్సయినా, ప్రొద్దున్నా, సాయంత్రం మీరు చాలా విషయాలు కోల్పోతారు. జాగ్రత్త! అరవైరోజుల పాటు ఆ విచిత్రమైనటువంటి నియమం తీసుకోండి. కాని ఇందులో మన రెగ్యులర్ రొటీన్ ఏదీ ఆగదు. కొంచెం టైమ్‌టేబుల్ మారుతుంది అంతే. యజ్ఞాలు ఆగవు. ఇక్కడ జరిగేటటువంటి ఆ సావిత్రీ పఠన కార్యక్రమాలు ఆగవు. కానీ ఈ కార్యక్రమాలు మిగతా కార్యక్రమాలు ఒకటే కనక సరిపోతాయి. ఇవేంటి దేని గురించి చెప్పాను. ఇది ఢమరు, త్రిశూలం యొక్క వివరణ ఇచ్చాను. ఈ ఢమరు, త్రిశూలం యొక్క వివరణ తరవాత ఇంకొస్త పైకివెళితే కత్తి, గద.

### కత్తి - గద (జ్ఞానము - సత్యము)

చెప్పినటువంటి విషయాలను రెండవసారి చెప్పటానికి టైముండదు. ఇక్కద. 60 రోజులలో మొత్తం ముగించాలి. ఇక్కడ మీకొక విషయం చెప్పేది. ఇప్పుడు నేను చెప్పేనే దీక్షలన్నీ, ఇందులో కేవలం రెండో మూడో తప్ప మిగతా దీక్షలన్నీ మీకు ఇది వరకటి జన్మలలో పూర్తయిపోయాయి. లేకపోతే ఇక్కడికి రారు. అసలు వినరు మీరు. అంచేత మీరు కంగారు పడకండి ఇన్ని దీక్షల





అని. ఆ దీక్షలూ మీకు అర్థమవుతాయి చెప్పినప్పుడు, మీరు ఏ స్థితిలో ఉన్నాయో అర్థమవుతాయి.

కాని మొన్న ఎవరో ఇక్కడ హిందీ మాట్లాడారు నాతో. నేను 24 ఏళ్ళు నార్తిండియాలో ఉన్నాను. కాని ఆయనతో హిందీ మాట్లాడ్డానికి మళ్ళా నేను తడబడ్డా. ఎంచేత? అలవాటులేక. మళ్ళా రెండు మూడు రోజులు మాట్లాడేస్తే మళ్ళా హిందీ వచ్చేస్తుంది. అలాగే ఈ దీక్షలు. ఈ సంస్కారాలు మీలో ఉన్నాయి. లేకపోతే ఈ అనుగ్రహ మాలామంత్రం మీకే ఎందుకు వస్తుంది? కానీ మీరు ఉపయోగించుకోకపోతే. ఆ కమండలాన్ని ఉపయోగించుకోకపోతే? అందుకు ఆయుధాలు అని చెప్పేది. ఆ చేతులని చూడండి. మీరు ఎలా జీవించాలో అది మీకు గుర్తింపచేయటానికి ఆ బొమ్మ వేయబడింది. దాన్ని మీరు నెమరేసు కోవాలి, మంత్రజపం చేస్తోన్నప్పుడు ఎదురుగుండా చూసుకుని అలాగ ఎలా చూసుకోవాలో కూడా చెప్తాను నేను. కాని ఆ భావం, అది బొమ్మ చూసేసరికల్లా ఇది గుర్తు రావాలి.

ఢమరు, త్రిశూలం చూసేసరికల్లా మీకు భాగవతంలోని పన్నెండు దీక్షలు, భగవద్గీతలోని పద్దెనిమిది దీక్షలు, మహాభారతంలోని పద్దెనిది దీక్షలు, రామాయణంలో ఉన్నటువంటి ఏడు దీక్షలు మీకు గుర్తువస్తాయి. గుర్తురావటమేకాదు ఆ స్థాయిలు గూడా మీకు అర్థమవుతాయి. రకరకాల స్థాయిలు ఉంటాయి. ఇప్పుడు ఒక కెమిస్ట్రీ పుస్తకం తీశారనుకోండి, ఇరవై ఛాప్టర్‌లు ఉంటాయి. స్టూడెంట్‌కి ఆ ఇరవైఛాప్టర్‌లు తెలుస్తాయి కదా! ఏ ఛాప్టర్ తెరిస్తే ఆ జ్ఞానం వాడికి వచ్చినట్టే, అమ్మ చేతిలో ఉన్నటువంటి ఖడ్గము, జ్ఞానఖడ్గము. అవన్నీ మీకు గుర్తొస్తాయి.

కానీ ఎప్పుడు గుర్తొస్తాయి? భగవద్గీతలో అనేకచోట్ల జ్ఞానఖడ్గము అని చెప్పబడింది. రామకృష్ణ పరమహంసకి నాగసాధువు దీక్ష ఇస్తే అమ్మ అడ్డొస్తోంది అంటాడు. కత్తితో నరికెయ్ అన్నాడు.ఆ ఖడ్గంతో నరికెయ అన్నాడు. ఆ జ్ఞానఖడ్గము. అలాగే మీకు రకరకాలైనటువంటి భావాలు అడ్డొస్తూ ఉంటాయి.

ఎందుకూ పనికిరాని చొప్పదంటు బాధ్యతలు మీకు గుర్తొస్తాయి. ఏం చెయ్యాలి? ఉపయోగించు, అమ్మచేతిలో ఉన్నటువంటి ఖడ్గాన్ని! కోసెయ్యండి వాటిని. పోస్ట్‌పోన్ చేసుకోండి. అరవైరోజులపాటు పోస్ట్‌పోన్ చేసుకోలేరా అలాంటి కొంప ములిగేటటువంటి ప్రొబ్లమ్స్ ఏం ఉండవు. చేసుకోగలగాలి మీరు అంతే.

ఆ బాధ్యతని అర్థంచేసుకుని, జ్ఞానము. ప్రక్కనేం ఉంది ఖడ్గంతో పాటు, గద, ముద్గర. తల్లియొక్క అతి విశేషమైనటువంటి శక్తి. ఆ శక్తికి అడ్డులేదు. గదాఘాతానికి అడ్డులేదు.ఆ గద యొక్క సింబాలిజమ్ అది. తరవాత తరవాత మనకి అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేద్దాం. మన శరీరంలో ఇవి ఎక్కడున్నాయి? ఖచ్చితంగా ఆ గద ఎలా ఉందో, ఆ ఖడ్గం ఎలా ఉందో, ఆ త్రిశూలం ఎలా ఉందో, ఆ పాశం ఎలా ఉందో, ఆ అంకుశం ఎలా ఉందో అవన్నీ మన శరీరంలో మన ఎనాటమీలో చాలా స్పష్టంగా కనిపిస్తాయి. బొమ్మల్లాగా కాదు ఖచ్చితంగా అలాగే ఉంటాయి అవి. వాటిని ఉపయోగించు కోవటం మనం నేర్చుకుందాం. గద.

### చక్రము - శంఖము

దాని తరవాత చక్రము, శంఖము. చక్రీయగమనము, సైక్లిక్ ప్రొసెస ఇరవైనాలుగు కోట్ల సంవత్సరాల తరవాత వచ్చేదటువంటి చక్రం ఇది. అలాగే అరవైవేల సంవత్సరాలచక్రం ఉంది. ఆరువేల సంవత్సరాల చక్రం ఉంది. అరవై సెకన్ల చక్రం ఉంది. అరవై సెకన్లు మూవ్ అయ్యే సరికల్లా చక్రం మూవ్ అవుతూనే ఉంటుంది. ఈ చక్రాలు ప్రకృతిలో ఎన్నిరకాలైనటువంటి చక్రాలున్నాయో, ఎన్నిరకాలైనటువంటి కాల జ్ఞానం అనుకోండి ఇన్‌డైరెక్ట్‌గా. మహాకాలచక్రం ఎలా గతిలో ఉంటుందో ఆ విద్యను నేర్చుకోండి. మీరు పదిమందికి చెప్పగలిగేదటువంటి స్థితికి రావాలి.

మీకు తెలుసు ఇదంతా, నా ధైర్యం అది. లేకపోతే నేను మాత్రం ఎక్కడ్నుంచి చెప్తాను మీకు. అంచేత మీరేం కంగారు పడకండి నాకు చదువురాదు మాష్టారు, మాకు బేగ్రౌండ్ లేదు మాష్టారు, మేం ఇంగ్లీష్ చదువుకోలేదు మష్టారు, మేం





సంస్కృతం చదువుకోలేదు మాష్టారు. నేనూ చదువుకోలేదు. కాని అవి మీ జీవితాలలో ఉన్నాయి. ఆ గురువుల యొక్క ఆ అవినాభావ సంబంధంతో ముడిపడి ఉన్నాయి. ఆ శంఖారావము! శంఖం ఎక్కడ్నుంచి వస్తుంది? శం అంటే శాంతి, ఖం అంటే ఆకాశము అకాశం నుంచి ఉద్భవిస్తాయి ఇవంతా గూడా. మీ యొక్క అంతఃకరణములు, మీ యొక్క అంతఃచేతనత్వములో నుంచి వచ్చేదటువంటి ఈ అద్భుతమైనటువంటి మహాయోగేశ్వరీదేవి యొక్క ప్రాదుర్భావము జరగాలి. అది ఈ ఉపాసన యొక్క రహస్యము.

### ధ్యానం

అంచేత అనుకున్నాం గనక ఇప్పుడు మనం కోసేపు ఈ మంత్రాన్ని జపం చేద్దాం పైకి. నాతో గొంతుక కలిపి చెయ్యండి. .... చేస్తాం. అంచేత మీ దృష్టి అమ్మ మీద ఉంచుకోండి. ఉంచుకుని, పాదాల దగ్గర్నుంచి, ఈ వరదహస్తం దగ్గర్నుంచి ఒక్కొక్క అంగాన్ని చూసుకుంటో, ఈ శిరస్సుల దగ్గర్నుంచి ఈ చక్రము, గధ ఇలా వచ్చి మళ్లా పాదాలు. అర్థమయ్యిందిగదా చెప్పింది ఏంటో. పాదాల దగ్గర్నుంచి మొదలెట్టండి. వరదహస్తము, ధనుస్సు, అంకుశము, కమండలము, త్రిశూలము, ఖడ్గము, శంఖము, ఏడు శిరస్సులు ఏడు రంగుల్లో, దాం, తరవాత చక్రము, గధ, ఢమరు, మాల, పాశము, బాణాలు, అభయము, కాళ్లు. మంత్రజపం చేసేసుకుంటో మీ కళ్లు అక్కడే తిప్పుతో ఉండండి. ఇంకెక్కడా చూడకండి. ఎవ్వరివేపు చూడకుండా ఇంక అలా తిప్పుకుంటూ ఉండటమే. స్పీడు మీ ఇష్టం. ఎవరి స్పీడు వాళ్ళది. మంత్రజపం స్పీడు కాదు, అమ్మ మీద దృష్టి ముఖ్యం..

**ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం**

**తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి**

**ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం ఓం**

**క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం**